File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

స్థాపితం 1928

The Largest Circulated Telugu Daily from Capital

రిజిస్టర్ నెం. 88

గోలకొండ పత్రిక

సంపాదకుడు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	„ 14-00
3 నెలలకు	„ 7-00
విడిగా	7 నయాపైసలు
ఆదివారం సంచిక	10 „

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

సంపుటి 17 సంచిక 232 • హైదరాబాదు 14—7—1964 మంగళవారం • 4 పేజీలు 7 పైసలు

100202

అఖిల భారత కార్పొరేటర్ల సభలు

హైదరాబాద్, జులై 13

అఖిలభారత మున్సిపల్ కార్పొరేటర్ల వార్షిక సమావేశం హైదరాబాదులో ఈ నెల 31 ఆగస్టు 1 వ తేదీలందు జరుగుతుంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నది. ఈసమావేశం మొదటే అఖిలభారత గ్రామీణ మరియు పట్టణాల సంబంధముల కమిటీ సమావేశం జరుగుతుంది. కేంద్ర ఆరోగ్య మంత్రిణి డాక్టరు సుశీలానయ్యరు ఈ సమావేశాలందు పాల్గొంటారు. అఖిల భారత మేయర్ల సభ కార్యవర్గం జులై 30న కార్పొరేషన్ హాలులో సమావేశమవుతుంది.



అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థ కేంద్రకమిటీ మరియు రాష్ట్రబోర్డు సమావేశాలను ఈనెల 21న జూబ్లీహాలులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు.

నిర్మల్‌లో జరిగిన పోలీస్ కాల్పులపై న్యాయవిచారణ

శాసన సభలో ముఖ్యమంత్రిహామీ

హైదరాబాదు, జులై 13

నిర్మల్‌లో జులై ఆరవ తేదీన పోలీసులు కాల్పులు జరుపగా ఒక విద్యార్థి చనిపోయాడనీ, 24 గురు వ్యక్తులు - వారిలో కొందరు విద్యార్థులు - గాయపడ్డారనీ, వారిలో 13 గురికి తీవ్రంగా గాయాలు తగిలినాయనీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

కాంగ్రెసు పార్టీ మరియు ప్రతిపక్షపార్టీలు రెంటికీ చెందిన పది మంది సభ్యులు సమష్టిగా ఇచ్చిన కాల్ అటెన్షన్ మోషన్‌కు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ పై విధంగా పేర్కొన్నారు.

జిల్లామరియు సెషన్సుజడ్జి హోదాగల అధికారిచే ఈ విషయమై న్యాయ విచారణ జరపవలసినదిగా ప్రభుత్వము ఉత్తర్వు ఇవ్వనున్నదని ఆయన అన్నారు.

ఈకాల్పుల వ్యవహారంలో జోక్యం కలిగి ఉండిన నిర్మల్ తహసీల్దారు సబ్ ఇన్స్పెక్టరును వెంటనే అప్రదేశము నుండి బదిలీ చేయడానికి ఉత్తర్వులు ఇవ్వబడినాయని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కాల్పులలో చనిపోయిన విద్యార్థి తల్లిదండ్రులపట్ల, మరియుగాయపడిన వారిపట్ల కూడా ముఖ్యమంత్రి సానుభూతిని వ్యక్తపరచారు.

ముందుగా విద్యార్థులను కొట్టినట్టి వర్తకుడిని ఆయన సేవకుల్ని పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్ళి వుండినచో పరిస్థితి ఇంత తీవ్ర స్థితికి రాకపోయిఉండేదని కూడా ఆయన తెలిపారు.

కాల్పులకు ముందుగా జరిగిననంఘటనలను శ్రీ బ్రహ్మానంద రెడ్డివివరిస్తూ జులై 6 వ తేదీన ఒక కార్మికుడు ఒక దుకాణానికి వెళ్ళి కొంత ధాన్యము కొనగోలు చేశాడు. ధాన్యం ధరపై కార్మికుడికి- దుకాణం యజమానికి మధ్య వివాదం చెలరేగడంతో వర్తకుడు, అతని సేవకులు కార్మికుడిని కొట్టారు. పాఠశాల వదలిన అనంతరం ఇళ్ళకు అదే సమయములో తిరిగి వస్తున్న విద్యార్థులు కొందరు అట్టి చర్యపట్ల అశ్యంతరాన్ని తెలియజేశారు. దానిపై వర్తకుడు విద్యార్థులను కొట్టాడు. దానితో మరి కొందరు విద్యార్థులు అక్కడానికి వచ్చారు. ఏదో ప్రమాదం జరుగుతుందన్న భావముతో వర్తకుడు సబ్ ఇన్స్పెక్టర్‌కు టెలిఫోన్ చేయగా, ఆయన నలుగురు కానిస్టేబుల్స్‌తో వచ్చారు.

విద్యార్థులను వెళ్ళిపోవలసినదిగా సబ్ ఇన్స్పెక్టరు చెప్పగా తమనికొట్టినందుకుగాను వర్తకుడు విద్యార్థులకు క్షమాపణలు చెప్పకోవాలి, లేదా శిక్షింపబడాలి అని కోరినట్టు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

అప్పటికి దాదాపు 1500 మంది దుకాణం యెదుట గుమిగూడారని ఆయన అన్నారు.

ఈ పరిస్థితి గురించి తహసీల్దారుకు తెలియజేయగా ఆయన కూడా అక్కడికి వచ్చారు దుకాణం యెదుట గుమిగూడిన విద్యార్థులు గుంపు చెల్లాచెదరు కావలసినదిగా ఆదేశించబడారు. అయినప్పటికీ విద్యార్థులు తమ పట్టుబట్టారు. గుంపు ముందుకువస్తూండగా, లాఠీఛార్జి చేయడానికి ఉత్తర్వు యివ్వబడినది. వర్తకుడు, అతని సేవకులు కూడా కర్రెలతో గుంపును వెనక్కు తోసినట్టు చెప్పబడుతున్నది. దానితో గుంపు రెచ్చిపోయినది. రాళ్ళు రువ్వినది. పోలీసులు మొదట పదిరౌండ్ల మందులేసిగుళ్ళుకాల్చారు. అదీ ప్రభావంవేయనందున పదిరౌండ్లు కాల్పులు సాగించారు. తహసీల్దారు సబ్ ఇన్స్పెక్టరు ఒకదుకాణంలో ప్రవేశించగా దానికి నిప్పంటించడానికి గుంపు ప్రయత్నించినది. ఆపైన పోలీసులు జులుకర్రలతో రెండురౌండ్లు మందుగుండ్లు కాల్చారని బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

శ్రీ దీనేశ్ సింగ్

న్యూఢిల్లీ, జులై 13

మలావి, కీన్యా, ఉగాండాల పర్యటించి విదేశ వ్యవహారాల ఉపమంత్రి దీనేశ్ సింగ్ నేడు ఢిల్లీకితిరిగివచ్చారు. వీరు కేంద్ర న్యాయ మంత్రి శ్రీ ఎ. కె. సేన్‌తో పాటు మలావి స్వాతంత్ర్యోత్సవాలలో పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్

న్యూఢిల్లీ, జులై 13

అస్సాంలో ఇరువదిరోజుల సుహృద్భావ పర్యటనను పూర్తి చేసుకొని వచ్చిన ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడు ప్రధానిలాల్ బహదూర్ శాస్త్రిని కలిశారు. సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణగూడా ప్రధాని శాస్త్రిని కలిశారు.

ఆహారధాన్యాల సేకరణ, ధరల పరిస్థితిపై పరిశీలన

ధరల పెరుగుదలను అరికట్టేచర్యల ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, జులై 13

పెరుగుతున్న ధరల అరికట్టడానికి ప్రభుత్వం తీసుకొనదలుస్తున్న చర్యలను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో వివరించారు.

మద్రాస్‌లో జులై 14, 15 తేదీలందు దక్షిణాది రాష్ట్రాల ఆహార మంత్రులు సివిల్ సప్లయిస్ కమిషనర్ల సమావేశాన్ని కేంద్ర ఆహార మంత్రి ఏర్పాటు చేస్తున్నారని అందు ఆహార ధాన్యాల ధరలు, ధాన్య సేకరణ ధరలు వీనికి సంబంధించిన ఇతర అంశాలు చర్చకు రాగలవని ధరల అదుపు చేయడానికి తీసుకొనదగు చర్యలు గూడా ఈ సమావేశం పరిశీలించగలదని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేటి సమావేశములో బెటర్‌మెంట్ విశాఖాల బిల్లు, సేద్యపు నీటి సరఫరా బిల్లుల పరిశీలించింది.

బెటర్‌మెంట్ విశాఖాల బిల్లు రు. 10 లక్షలకు మించిన ప్రాజెక్టులకు వర్తిస్తుంది. అట్టి ప్రాజెక్టులవల్ల లాభపడే భూములయజమానులముందుగా బెటర్‌మెంట్ పన్నును చెల్లించాలి. ఖుష్కీభూములైతే ఎకరానికి రు. 200 చొప్పున ఆరు సమాన వాటాలలో తరి భూములయితే ఎకరానికి రు. 100 చొప్పున వాళ్లు సమాన వాటాలలో ఈ పన్ను వసూలు చేయబడుతుంది. ఈ ప్రాజెక్టు క్రింది ఏ గ్రామపు ప్రజలలోనైనా మూడింట రెండు వంతుల మంది బెటర్‌మెంట్ విశాఖాల ముందుగా చెల్లించుటకు అంగీకరించిన ఈ పన్ను రైతులందరి వద్ద వసూలుచేయబడుతుంది.

1966జూన్ వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 6.5 లక్షల ఎకరాలు సాగుకురావాలి, ఈ ప్రాజెక్టు భూములకు నీటి సరఫరా బిల్లు తక్కువగా అమలులోనికి రాగలదు. వంటకాలు వల్ల ప్రత్యనిధి సేద్యపు కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలుపరచే స్థితిలోలేదు. ఈ కాలువ త్రవ్వకానికి కేంద్ర ప్రభుత్వము రు. 13 కోట్ల ఆర్థిక సహాయాన్ని ఇస్తానన్నది. కేంద్ర సహాయము అందేలోగా ఈ బిల్లును శాసన సభచే ఆమోదింపచేయాలి.

బ్లాకుల వర్గీకరణపై కోర్టు ఉత్తర్వు

బ్లాకుల వర్గీకరణపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభావాన్ని రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేడు పరిశీలించింది. ప్రభుత్వం బ్లాకుల సంఖ్యను నిర్ణయిస్తూ జి.ఓ.ను చేసే ముందు న్యాయశాఖను అడ్వొకేట్ జనరల్‌ను సంప్రదించి ఉండవలసినదని పలువురు సభ్యులు విమర్శించారు.

ఈ విధంగా చేయక పోనిదము వల్ల ప్రభుత్వం అప్రతిష్ఠపాలై పోతున్నదన్నారు వీరు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి ఈ జి. ఓ. పైతమ అభిప్రాయాలు తెలిపారు. దీనిని విడదల గూర్చి న్యాయశాఖను విచారించడమైందన్నారు. న్యాయస్థానము తీర్పు తమ గౌరవానికి భంగకరంగా ప్రభుత్వం తీసుకోవాల్సిన పని లేదని పొరపాట్లు జరిగిన వానిని సరిదిద్దుకోవడములో తప్పు లేదని భారతరాజ్యాంగం సహితం పలుమారులు మార్చబడిందని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో తెలిపారు కొందరు సభ్యులు ఇటీవలి వర్గకు పంచాయత్ రాజ్ మంత్రిగా ఉన్న డా॥ చెన్నారెడ్డి రాజీనామా కావ్యాలనిగూడా కోరారు.

బిహారు రాష్ట్రంలో అధికవర్షాలు, వరదలు

ముజఫరుపూరు, జులై 13

గతవారంనుండి ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నందువల్ల ముజఫరుపూరు జిల్లాలోని పెక్కు ప్రాంతాల్లో వంటచేలు జలమయమైనవి.

ఈ ప్రాంతంలోని భాగ్మతి గండక్ బుర్హిగండక్ నదులు వరద నీరు నింపుకొని పొంగు వారుతున్నాయి.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం: శ్రీ సంజీవరెడ్డికి తెన్నేటి, వావిలాల అభ్యర్థన

హైదరాబాద్, జులై 13

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం పథకము కొనసాగేందుకు సాయశక్తులాపరిశ్రమించవలసినదిగా కేంద్ర ఉక్కుగనుల శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాల కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

శ్రీ తెన్నేటి, వావిలాల ఒక సంయుక్త ప్రకటనలో విశాఖపట్నం ఉక్కు కర్మాగార ప్రాజెక్టును కేంద్ర గనుల శాఖామంత్రి ఉపసంహరించడం విచారకరమని పేర్కొన్నారు. రేవు స్థావరాలుగల పథకాలు దేశానికి ఎక్కువ లాభాలు చేకూర్చగలవన్న అభిప్రాయాన్ని విదేశీ నిపుణులు వెలిబుచ్చుతూ, విశాఖపట్నం మరియు గోవాను సూచించారనీ ప్రాజెక్టు ప్రాంతము సమీపములోగానీ, చుట్టుగానీ ఉక్కుగనులు మనుగడ సమస్యయే ఉత్పన్నము కాదనీ, వాస్తవానికి, విశాఖపట్నానికి ఒక ప్రత్యేక రైలు మార్గముకూడా వేయబడినదనీ. ఒకటి రెండు సంవత్సరాల్లో అది అమలులోనికి రానున్నదని వారు సంయుక్త ప్రకటనలో ప్రస్తావించారు. విశాఖపట్నాన్ని హాస్పేట్‌తో కేంద్రమంత్రి పోల్చడము సక్రమముకాదు. అదిగాక అవసరమూ కాదనీ వారు అభిప్రాయపడ్డారు.

గ్రామ పంచాయతీల సవరణబిల్లుకుఆమోదం

హైదరాబాదు, జులై 13

తెలంగాణా ప్రాంతీయ కమిటీ సూచించిన ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల సవరణ బిల్లును నేడు రాష్ట్రశాసనసభ ఆమోదించింది. ప్రతిపాదనలు దీనికి లేదలచిన సవరణలన్నీ వీగిపోయినవి.

పంచాయత్ సమితులు, జిల్లా పరిషత్తుల బిల్లు

ప్రాంతీయ సంఘంచేసిన సవరణలపై ప్రతిపక్ష సభ్యుల ఆక్షేపణ

హైదరాబాదు, జులై 13

పంచాయత్ సమితులు జిల్లా పరిషత్తుల సవరణ బిల్లును తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలించినప్పుడు అందుచేసిన కొన్ని సవరణలకు రాష్ట్రశాసనసభలో ప్రతిపక్షాల సభ్యులు కొన్ని అభ్యంతరాల లేవదీశారు.

అర్డినెన్స్ స్థానే ప్రవేశ పెట్టబడిన ఈ బిల్లు కొత్త జిల్లాకును ఏర్పరచడానికి లేక ఉన్న జిల్లాకులలోనేని వైశాల్యాన్నైనా హెచ్చించడానికి తగ్గించడానికి అధికారాన్ని కలిగిస్తున్నది.

ప్రాంతీయ సంఘం ఈబిల్లులోచేసిన సవరణ జిల్లాకు ప్రాంతాలను గూర్చి ప్రభుత్వం చేసిన కొన్ని ప్రకటనలు జిల్లాకుల పునర్వర్గీకరణ జిల్లాకులలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల క్రమబద్ధతనిగా చేస్తున్నది.

ప్రాంతీయ సంఘం శాసనసభకు నివేదించిన తీరులో ఈ బిల్లు ద్వితీయ పరిశీలనకు పంచాయత్‌రాజ్ మంత్రి దీనిని శాసనసభలో ప్రతిపాదించగా శ్రీ పి. రాజగోపాలనాయుడు -స్వతంత్ర- ఈ బిల్లులో ప్రాంతీయసంఘం చేసిన సవరణకు అభ్యంతరం తెలిపారు ఇది బిల్లు ఉద్దేశాలు కారణాలలో పేర్కొనబడలేదన్నారు.

స్పీకరు ప్రతి ఒక్క అంశము బిల్లు ఉద్దేశాలు కారణాల ప్రకరణంలో పేర్కొనాల్సిన అవసరము లేదన్నారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (ఇం) ఈ బిల్లుకు చేయబడిన సవరణదాని పరిధిలోనిది కాదన్నారు. ప్రాంతీయ కమిటీ తన పరిశీలనలో ఏవైనా స్వల్పమైన మార్పులను సూచింపవచ్చునే కాని ప్రధానము మరియు మౌలికమైన మార్పులసూచించడానికి వీలు లేదన్నారు. ఇప్పటి సవరణలు తమధ్య హైకోర్టు కొన్ని పంచాయత్ సమితుల ఎన్నికలు చెల్లవని ఇచ్చిన తీర్పులోని అభ్యంతరాలను తొలగించుటకు ఉద్దేశింపబడినవన్నారు. ఈ చర్చలో ఎ. వెంకటేశ్వరరావు(కాం) ప్రతిపక్ష నాయకుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, తెన్నేటి విశ్వనాథం పాల్గొన్నారు. స్పీకరు తమ రూలింగ్‌ను ఇంకా ఇవ్వలేదు.

ప్రధానితో పంజాబు ముఖ్యమంత్రిసమావేశం

న్యూఢిల్లీ, జులై 13

నిన్న ఇక్కడికి వచ్చిన పంజాబ్ ముఖ్యమంత్రి రామ్‌కిషన్ నేడుప్రధాని లాల్ బహదూరుశాస్త్రిని కలసి అరగంటసేపు మాట్లాడారు.

దాస్ కమిషన్ రిపోర్టు కలుగచేస్తున్న ప్రభావం పంజాబ్ రాష్ట్రంలో అనినీతి నిర్మూలనకు సంబంధించిన అంశాల రామ్‌కిషన్ ప్రధానితోచర్చించారు. సదాచార సమితి కార్యదర్శి భీమ్‌సేన్‌సచారు గురుముఖుసింగు ముసాఫిరు ఎం.పి. లను గూడా శ్రీ రామ్‌కిషన్ కలిశారు.

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్ర కమ్యూనిస్టు సెక్రటేరియట్ ఏర్పాటు

శ్రీ డాంగే వర్గం అధ్యర్యంలో

కలకత్తా, జులై 13

శ్రీ డాంగే నాయకత్వానగల భారతకమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి అధికారానికిలోబడిపార్టీ నియమావళికి అనుగుణ్యముగా సర్వవిధులను నిర్వర్తించడానికిగాను సంపూర్ణ అధికారాలతో 9 మంది సభ్యులుగల సెక్రటేరియట్ పశ్చిమబెంగాల్ రాష్ట్రములో ఏర్పాటుచేయబడింది.

పార్టీ జాతీయ మండలి అధికారాన్ని శిరసావహించే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇరవైముగ్గురు సమావేశమై ఏకగ్రీవంగా ఈ సెక్రటేరియట్ సభ్యులను ఎన్నుకొన్నారు.

సెంటల్ సెక్రటేరియట్ ప్రతినిధిగా శ్రీ పి.పి. జోషీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ రాజేశ్వరరావు కూడా ఈ సమావేశానికి హాజరై సమైక్యతకొరకు ఇటీవల ఢిల్లీలో జరిగిన సంప్రదింపుల గురించి తమ నివేదికను సమర్పించారు.

వ్యవసాయోత్పత్తుల పెంచటానికి పథకాలు

న్యూఢిల్లీ, జులై 13

ఆమోదం పొందిన వ్యవసాయపు పద్ధతులు ఆధారంగా చేసుకొని గ్రామసీమలలో ఉత్పత్తికి సులభ సాధ్యమైన పథకాలు రూపొందించవలసిన అవసరముందని, యిందుకు సంబంధించిన పరిశీలక బృందం ఉద్ఘాటించింది. ఈ పరిశీలక బృందంచేసిన సిఫార్సులను దృష్టియందుంచుకొని గ్రామాలలో ఉత్పత్తికి సంబంధించిన పథకాలను రూపొందించి అమలు పరచే విషయం యావత్తూ సమాజాభివృద్ధి, సహకారశాఖ వార్షిక సమావేశంలో చర్చిస్తారు. జులై మూడవ వారంలో ఈ సమావేశం జరుగుతుంది.

గ్రామీణ పథకాలను తయారు చేయటంలో ప్రగతి మార్గాలను అనుసరించే కర్షకులను ఆధారంగా చేసుకొని వాటిని అభివృద్ధి పరచటానికి ప్రాముఖ్యమివ్వాలని ఆ పరిశీలక బృందం ఉద్ఘాటించింది.

దేశంలో నీటి పారుదల సౌకర్యాలను సక్రమంగా వినియోగించడం గురించి కూడా ఈ వార్షిక సమావేశములో చర్చిస్తారు. 20లక్షల 21వేల ఎకరాలకు ఈ సౌకర్యాన్ని వినియోగించడం జరగటం లేదని అంచనా వేశారు. ఇందుకు పంటకాలువలు లేకపోవటం అనేది కాక చాలావరకు యితర కారణాలు వున్నాయని అభిప్రాయపడ్డారు. అయితే ఈ విషయంలో విస్తరణ సంస్థలూ, పంచాయతీ రాజ్ సంస్థలూ ప్రత్యేక పాత్ర వహించాయి.

గుంటూరుజిల్లా ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం

గుంటూరుపల్లి, జులై 13

గుంటూరుపల్లిలోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం గుమాస్తాల మహాసభ జరిగినది. ఈ క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు యం. రామస్వామి; ఉపాధ్యక్షులు డి. వీరయ్య; కార్యదర్శి యం. పర్వతాలు; కోశాధిపతి కె. వీరయ్య; సభ్యులు: బి. రాములు; కె. సత్తయ్య.

కార్మికుల విద్యా కార్యక్రమంపట్ల యజమానుల ఆసక్తి

హైదరాబాద్, జులై 13

కార్మికుల విద్యాకేంద్రము ప్రాంతీయ డైరెక్టరు శ్రీ ఎ.ఎం. మూసవీ ప్రారంభించిన కార్మికుల విద్యాకార్యక్రమము యజమానులలో కూడా ఆసక్తిని రేకెత్తిస్తున్నట్టు తెలుస్తున్నది. కార్మికులకు, యజమానులకు కూడా ప్రయోజనము కలగించే సదస్సులను ప్రత్యేకాంశముగా ప్రవేశపెట్టబడినది. ఇంతవరకు ఐదు సదస్సు జరిగినవి. ప్రాంతీయ కేంద్రములో జులై 16వ, జులై 17వ సాయంత్రము 8గంటలకు మరో రెండు సదస్సులు ఏర్పాటు చేయబడనున్నాయి. ప్రభుత్వమరియు ప్రవేట్ రంగాల ప్రతినిధులు కూడా ఈ సదస్సులో పాల్గొనవచ్చు.

నాగభూమిలో కొనసాగుతున్నది అంతర్యుద్ధమే

శ్రీ హేంబారువా ఎం. పి. హెచ్చరిక

గౌహతి, జులై 13

నాగ విద్రోహులు ఏర్పాటు చేసుకున్నామనిచెప్పే ఫెడరల్ ప్రభుత్వాన్ని రద్దు చేయుమని భారత ప్రభుత్వం అట్టిమేటం ఇవ్వాలని ఈ హెచ్చరికను పాటించనిచో కఠిన చర్యలు తీసుకోనాలని హేంబారువా ఎం పి. కోరారు. వీరుసంయుక్త సోషలిస్టు పార్టీ అస్సాం శాఖ కార్యదర్శి.

నాగాలాండ్‌లో నేడు జరుగుతున్నది అంతర్యుద్ధమని హేంబారువా అన్నారు. ఇది విదేశీ దురాక్రమణ కన్నా ప్రమాదకరమైనదని ఫిజో అనుయాయులు నాగాలాండ్ స్వాతంత్ర్యవాంఛను విడనాడిన శాంతి పరిస్థితుల ఏర్పాటునే కోరిన మనం ఆహ్వానించగలమన్నారు వీరు.

నాగాలాండ్‌లో ప్రస్తుతముగల శాంతి సాధన బృందాన్ని ఉపసంహరించుకోవాలని ఇది నాగాలాండ్ ఫెడరల్ ప్రభుత్వంతో శాంతి ఒప్పందాన్ని చేసుకో బోవడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకమని హేంబారువా హెచ్చరించారు.

నాగ విద్రోహులకు పాకిస్తాన్-చైనాల నుండి నిరంతరం సహాయము అందుతున్నది. వారిని సంతృప్తి పరచ ప్రయత్నించడం వల్ల ఇంకా రెచ్చిపోగలరే కాని ప్రయోజనం శూన్యం. ప్రస్తుతం పెకింగ్‌లోగల నాగవిద్రోహి నాయకుడు జనరల్ కైటో సెమా తిరిగి నాగాలాండ్‌కు రాప్రయత్నిస్తున్నారు. చైనాలో కొందరు నాగస్త్రీ, పురుషులకు గెరిల్లా యుద్ధంలో శిక్షణ ఇవ్వబడుతున్నదని వీరి అట్టు ఒకటి నాగ భూమిలో ప్రవేశించినదని సమాచారమందినదని మరో అట్టు నాగ భూమిలో ప్రవేశించ ప్రయత్నిస్తున్నదని వీని అన్నింటి వల్ల నాగ విద్రోహులకు నాగభూమిలో శాంతి కన్నా అంతర్యుద్ధం కొనసాగింపే ఇష్టమని తేలిపోతున్నదని హేంబారువా ప్రకటించారు.

పెదనందిపాడు ఎగువ కాలువ పథకం

హైదరాబాదు, జులై 13

గుంటూరు జిల్లాలోని పెదనందిపాడు ఎగువ కాలువను రాష్ట్ర ప్రభుత్వము త్వరలో చేపట్టదలుస్తున్నది. దీనికి భారత ప్రధాని శ్రీ లాల్ బహదూరు శాస్త్రిచే ప్రారంభోత్సవము చేయిస్తారు. ఈ పథకం వల్ల గుంటూరు జిల్లాలోని అరువది గ్రామాల ప్రజలకు బాపట్ల ప్రజలకు లాభం కలుగుతుంది. ఈ స్కీముపై రు. 70 లక్షల వ్యయం కాగలదని అంచనా.

17-7-64 మ॥ 12-15 కు విడుదల

పూజా-కే-ఫూల్

తా: అశోక్‌కుమార్, మాలాసిన్హా, ధర్మేంద్ర, సంధ్యారాయ్, నిమ్మి.

దర్శకత్వం: భీమ్ సింగ్

సంగీతం: మదన్ మోహన్

రాయల్ నటరాజ్

హైదరాబాద్ నికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారము: 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్.

17-7-64 మ॥ 12-30 గొప్ప విడుదల

ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న చిత్రం

ఎప్పోలో ఆర్ట్స్ సమర్పించు న్యాయ శర్మాస్:

కినారే-కినారే

తా: దేవానంద్, మీనాకుమారి, చేతన్ ఆనంద్, సుందర్, కక్కు, కొత్తనటి బి. ఎస్. భావ, గెస్టుఆర్టిస్టు: ఐ. ఎస్. జోహార్, రాజేంద్రనాథ్, భరతనాట్యం- రాగిణి.

దర్శకత్వం: చేతన్ ఆనంద్

సంగీతం: జైదేవ్

జమ్ ఆయ్ (పూర్తి వర్‌కండిషన్డు) హైదరాబాద్

మినర్వా నికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారము 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

—విజయ విడుదల.

మీ బనారస్ చీరెలకు

నూతన కాంతి కల్పించబడును

బనారసి, నూలు, సిల్క్, బార్డర్ లేక టిస్యూ చీరెలు మా వద్దకు తీసుకొనిరండి, వాటికి నూతనత్వం కల్పించగలము. నేడే కొన్నట్లు కన్పించును.

మా ఏ బ్రాంచిలోనైన మేనేజర్‌తో సంప్రదించండి:

—ఫ్యాషన్స్—

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

హెడ్డాఫీసు: వర్క్‌షాప్: 43, భూలోక్‌పూర్, నికింద్రాబాద్

బ్రాంచీలు: హైదరాబాద్, మదీనాబిల్డింగ్, నయాపూల్, చాదర్‌ఘాట్, కాచిగూడ, చిక్కడపల్లి, హిమాయత్‌నగర్, రెసిడెన్సీరోడ్, నాంపల్లి, ఆబిడ్‌రోడ్, రామకృష్ణాపురం, నికింద్రాబాద్ రాష్ట్రపతిరోడ్ మరియు పార్కులేన్.

(AA)

ఏ. ఎఫ్. స్టేషన్
హాకింపేట్

దిగువ నుదాహరించిన కంట్రాక్టులకు అనుమతి పొందిన కంట్రాక్టర్లుగా రిజిస్ట్రేషన్ కొఱకు హాకింపేట్, ఏర్ ఫోర్స్ స్టేషన్ నెం. 1 జెట్ ట్రయినింగ్ వింగ్ ఆఫీసర్ కమాండింగ్‌కి దరఖాస్తులు కోరబడుచున్నవి.

(i) హాస్టళ్ళకు పదార్థముల సప్లయి (ii) ఫ్లయిట్ క్యాడెట్స్ దుస్తుల ఉతుకుట (iii) క్యారక్ మరియు సిక్ క్వార్టర్స్ వాషింగ్ సర్వీసులు (iv) టెయిలరింగ్ కంట్రాక్టు (v) మోచి కంట్రాక్టు.

రిజిస్ట్రేషన్ రుసుము లేదు, దరఖాస్తు పంపించునపుడు దిగువ వివరములను దరఖాస్తులలో పేర్కొనవలెను.

(ఎ) ఏర్ ఫోర్స్ లోకల్ సర్వీసుల పూర్వానుభవం (బి) రక్షణశాఖ లేక ఏ యితర ప్రభుత్వశాఖలలోనైన స్థానిక సర్వీసులలో పూర్వానుభవం (సి) ఆర్థికస్థితి (డి) వ్యాపార స్థాయి (ఇ) ఏవయిన యితర యోగ్యతలు.

DA- 1 (75)/64.

జులై 14, 15, 16 తేదీలు
ఉ॥ 11-30 కు ప్రత్యేక ఆటలు
విఠల్ ప్రొడక్షన్స్:
మదనకామరాజు
కథ
నిర్మాత, దర్శకుడు:
బి. విఠలాచార్య
తా: శాంతారావు, రాజనాల, బాలకృష్ణ, రాజశ్రీ, అనూరాధ
కమల్ - హైదరాబాద్

నేటి రాత్రి
వెంకట రమణా వారి:
బాలనాగమ్మ
(కొత్త ప్రింటు తెలుగు)
తా॥ ఎస్. టి. రామారావు, అంజలి, ఎస్. వి. రంగారావు, రేలంగి, రాజసులోచన,
దర్శకత్వం:
వేదాంతం రాఘవయ్య
సంగీతం: టి. వి. రాజు
రాజేశ్వర్ - సికింద్రాబాద్
ప్రతిరోజు: 2-00, 6-00, 9-30.
—ఎ. ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్.

లేవ సంయుక్త వారం
నవకళా నికేతన్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు:
"బాద్‌షా"
పాటలు, నృత్యములు గేవాకలర్‌లో
తా॥ దారాసింగ్, నిషి, శివారి, కుమారి రాణి, కుముద్ త్రిపాఠి
8 రోజులు మాత్రమే
క్రిష్ణా హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30.
—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్.

16వ సంయుక్త వారం
పెండ్యాల సంగీతం, నాగార్జునసాగర్ దృశ్యాలు, చూచి ఆనందించండి:
సురేష్ ప్రొడక్షన్:
రాముడు- భీముడు

తా: ఎన్. టి. రామారావు, జమున, ఎస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, విజయలక్ష్మి, రాజనాల, సూర్యకాంతం.
సాగర్ టాకీస్ హైదరాబాద్ — కోలారం
ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-00, 9-30
మరియు
రాజరాజేశ్వరి - వరంగల్
లక్ష్మి రామవరం — నరసింహమ్ టాకీస్ నాగార్జునసాగర్
—వాణి రిలీజ్

లండన్ కోడి సం॥ ఆషాఢ శు॥ షష్ఠి తె 4-27 ఉత్తర ఫల్గుని రా 2-21 ఉ వ 9-25 మొ॥ 11-2 వరకు (శాలివాహన శకము: 28-4-1886) 14-7-1964 మంగళ వారం

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
14 జులై 1964
మంగళ వారము

అతివాదకమ్యూనిస్టులు

—×—

భారత కమ్యూనిస్టు పార్టీనుండి వేరుపడిన అతివాద కమ్యూనిస్టులు అయిదు రోజుల పాటు తెనాలిలో సమావేశమయినారు; అతివాద కమ్యూనిస్టుల యీ అయిదు రోజుల సమావేశము మొదట అనుకొన్న ప్రకారము విజయవాడలో జరుగలేదు. విజయవాడలో అతివాదులు, మితవాదులు ఒకరి యిండ్లను మరొకరు తగులబెట్టుకొని శాంతిభద్రతలకు భంగము కలిగించి ఉద్రిక్త పరిస్థితిని కలిగించినట్లు చెప్పబడినందు వలన అతివాద కమ్యూనిస్టులు విజయవాడలో యేర్పాటు చేయదలచిన సమావేశానికి ప్రజలనుండి, ప్రభుత్వము నుండి అభ్యంతరము తెలుపబడినది. ఈ అభ్యంతరము కారణముగా అతివాద కమ్యూనిస్టుల సమావేశాలు తెనాలిలో జరిగినవి. విజయవాడలో యీ సమావేశము జరిగియుండినచో బహుశః అతివాద కమ్యూనిస్టులు, మితవాద కమ్యూనిస్టుల మధ్య కలహాలు, కొట్లాటలు జరిగియుండెడివి; బలాబలాలను బహిరంగముగా వీధులలో ప్రదర్శించుకొనడానికి అవకాశము దొరికియుండెడిది. కాని ప్రభుత్వ అభ్యంతరము వలన పాపము వారికి అట్టి అవకాశము తప్పిపోయినది. మితవాదులు జోక్యము లేనందువలన తెనాలి సమావేశము చాల చప్పచప్పగా జరిగిపోయినది. ఇందువలన రోషావేశములోనున్న అతివాద కమ్యూనిస్టులకు కూడ ఆశాభంగము జరిగినదని తెలియుచున్నది.

అతివాద కమ్యూనిస్టులు, మితవాద కమ్యూనిస్టులు అన్న పదాలను ఉపయోగించడము వలన ప్రజలకు అసలు పరిస్థితి సరిగా అర్థము కావడములేదు. పేరుకు "మితవాదు" లయినా మితవాద కమ్యూనిస్టులుగూడ నినాదాలను వల్లించడములో అతివాద కమ్యూనిస్టులకు యెంతమాత్రము తగ్గిపోవడము లేదు. అందువల్ల మితవాద కమ్యూనిస్టులు, అతివాద కమ్యూనిస్టులు అన్న పదాలను ప్రయోగించుటకు బదులుగా మితవాద కమ్యూనిస్టులను మాస్కో అనుయాయులుగా, అతివాద కమ్యూనిస్టులను మావో ముఠాగా లేక పెకింగు భక్తులుగా పేర్కొన్నచో ప్రజలకు పరిస్థితి స్పష్టముగా అవగాహన కాగలదు. తెనాలిలో అయిదురోజుల పాటు సమావేశము జరిపినది యీ మావో ముఠావారే; మరొక పేరుతో పిలువవలెనన్నచో వీరే పెకింగు భక్తులు. దళలవారీగా ఆయా దేశాల పరిస్థితులకు అనుగుణముగా సామ్యవాద సమాజాలు యేర్పడ గలవను శాంతియుత స్వాతంత్రముతో యీ అతివాద పెకింగు భక్తగణానికి విశ్వాసములేదు; వెనువెంటనే మావో దొంగచాటుగా అందించెడి కత్తులు, కటారుల సహాయముతో ప్రజాస్వామిక ప్రభుత్వాలను కూలద్రోసి విచ్ఛిన్న కర చర్యలను జరుపవలెనని యీ ముఠా ఆశయమని చెప్పబడుచున్నది. మన పవిత్ర భూభాగముమీదసామ్రాజ్యవాంఛతో, విస్తరణ కాంక్షతో పట్టపగలు దురాక్రమణ జరిపిన చైనా కమ్యూనిస్టు విశ్వాస ఘాతుకుల నాయకుడు మావో మీది భక్తి విశ్వాసాలను చాటుకొనడానికి కాబోలు పెకింగు భక్తులు తెనాలి సమావేశ స్థలములో మావోచిత్రపటాన్ని పూలదండలు వేసిపెట్టినారు.

ఇంతటి ఘోరము మరొక దేశములో సహించబడదు; మన దేశపు స్వాతంత్ర్యము, సార్వభౌమాధికారాలమీద దురాక్రమణ జరిపి, మన దేశము పట్ల శత్రుత్వము వహించి, మనప్రియతమ నాయకుని అగౌరవించిన కమ్యూనిస్టు చైనా దేశపు నియంత మావోను మనకన్నుల యెదుటనే పూజించుచున్నారు. పంచమాంగదళాలు, కమ్యూనిస్టుచైనా ఏజంట్లు, విద్రోహశక్తులు, దేశవ్యతిరేకులు యెంత విచ్చలవిడిగా, యెంత స్వేచ్ఛగా విహరించుచున్నారో యిందు వలన స్పష్టమగుచున్నది. ఒక వైపున దేశములో అత్యవసర పరిస్థితి అమలులో నున్నది; మరొక వైపున మన దేశముమీద కత్తిగట్టినవారికి వీరపూజ జరుగుచున్నది. ఇది చాల విచిత్రమైన విషయము. తెనాలి సమావేశములో యేమి జరిగినదో మనకు తెలియదు; బయటికి పొక్కిన వార్తల ప్రకారము అతివాద కమ్యూనిస్టులు భారత ప్రభుత్వాని కేనీతులు నేర్పుతున్నారు; మనం తటమనమే కమ్యూనిస్టుచైనా నియంతలతో సంప్రదింపులకు సిద్ధము కావలెనట; యింతకంటె అవమానకరము మరొకటి ఉండబోదు. స్వర్గీయ జవహర్లాల్ అనుసరించిన విధానానికి యిది వ్యతిరేకము. లండన్‌లో కమ్యూనిస్టు చైనా ప్రమాదాన్ని గురించి శ్రీ టి.టి. కృష్ణమాచారి చాటి చెప్పడము తెనాలిలో సమావేశమయిన అతివాద కమ్యూనిస్టులకు నచ్చలేదు. అతివాద కమ్యూనిస్టులు అసలు రంగు పూర్తిగా బట్టబయలయినది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యింకను వీరిపట్ల ఉదాసీన వైఖరిని అవలంబించడము యెంత మాత్రము క్షేమము కాదు.

సాయుధపాకిస్తానీలచే యుద్ధవిరమణ రేఖ ఉల్లంఘనలు
సమితి పరిశీలనాధికారిచే ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు

కరాచీ, జులై 13

కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖను దాటి పాకిస్తానీ సివిలియన్‌లు సాయుధులై దాడి జరుపుతున్న సంఘటనలను గురించి ఇండో పాకిస్తాన్ అధికారులు ఈసారి తమ సమావేశములో చర్చించగలరో లేదో తెలియదని ఇక్కడి అధికార వర్గాల వారంటున్నారు.

ఇటువంటి సమావేశము ఒకటి జరుగాలని సమితి ప్రధాన సైనిక పరిశీలకుడు జనరల్ నిమ్మో సూచించినట్లు తెలుస్తున్నది.

సాయుధ పాకిస్తానీలు భారత భూభాగములోకి చొచ్చుకు వెళ్ళారన్న వార్తలో నిజములేదని పాకిస్తాన్ అధికారులంటున్నారు. అందువల్ల కాశ్మీరు యుద్ధవిరమణరేఖ ఉల్లంఘనలపై ఉన్నతస్థాయి చర్చలకు అవకాశమే ఉండదని పాక్ అధికారులు భావిస్తున్నారు.

యుద్ధవిరమణ ఒప్పందము ప్రకారము సరిహద్దు రక్షణకు సాయుధ పౌరులను నియోగించడము సరికాదు. కాని పాకిస్తాన్ మాత్రము మామూలు దళాలతోపాటు గెరిల్లాలను కూడా సరిహద్దుల రక్షణకు వినియోగిస్తున్నది. వీటికి అధ్వర్యం వహించారు.

ఇండియా-పాకిస్తాన్ల మధ్య శతుత్వం
కొనసాగించుకోడమంత పిచ్చితనం మరొకటి ఉండదని అయూబ్ ఖాన్

లండన్, జులై 13

ఇండియా, పాకిస్తాన్ల మధ్య శత్రుత్వాన్ని కొనసాగించుకోడమంత ఉన్మాదం మరొకటిలేదని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నిన్న ఇక్కడ ప్రస్తావించాడు.

నిన్న పాకిస్తానీల సమావేశం ఒకటి జరిగింది. అందులో ప్రసంగిస్తూ అయూబ్ ఖాన్ భారతార్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని విందుకుపిలిచిన విషయము ప్రస్తావించాడు. పాకిస్తాన్‌తో ఒప్పందానికి వచ్చేట్లయితే భారత ప్రభుత్వం సగంరక్షణ వ్యయాన్ని తగ్గించుకోనవచ్చునని శ్రీ టి. టి. కృష్ణమాచారికి తెలిపినట్లు అయూబ్ ఖాన్ ప్రస్తావించాడు కూడా. మిగతావిషయాలెట్లా ఉన్నా పాకిస్తాన్ ఎక్కడదాడిచేస్తుందో అనే భయంతో ఇండియా సైనిక బలాన్ని పోషించవలసిన అవసరము ఉండదని అయూబ్ ఖాన్, టి.టి.కె.కు తెలిపాడట.

గ్రేట్ బ్రిటన్‌లోని పాకిస్తాన్ పౌరుల సంస్థల జాతీయ ఫెడరేషన్ నిన్న అయూబ్ ఖాన్‌కు అభినందన పత్రాన్ని సమర్పించింది. బ్రిటన్‌లోని 87 పట్టణాల్లోగల పాకిస్తానీ పౌరులకు చెందిన 49 సాంస్కృతిక-వృత్తిసంఘాలకు ఈ ఫెడరేషన్‌లో ప్రాతినిధ్యం ఉంది.

పాకిస్తాన్ అభివృద్ధినిమిత్తం భారత దేశంతో శాంతిస్నేహ సంబంధాలు అవసరమని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ అన్నారు.

టి. టి. కె తో తన చర్చలుగురించి మాట్లాడుతూ దానివల్ల జరిగే ప్రయోజనాలెట్టివో చూద్దామనీ ఇప్పటి వరకూ పరస్పర సమస్యల పరిష్కారానికి జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమైనవనీ ఉభయదేశాలస్నేహానికిగల విలువను, అవశ్యకతను ఇండియా ఇంకా గుర్తించలేదనీ అయూబ్ ఖాన్ అన్నాడు.

జాంనగర్‌కు ఉపరాష్ట్రపతి ఆగమనం

జాంనగర్, జులై 13

ఉత్తరాఫ్రికా కాలదేశు అల్జీరియా మొరాక్కో, ట్యునీషియా దేశాలలో 20 దినాల సుహృద్భావ పర్యటన అనంతరం ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ నిన్న జాంనగర్ చేరారు.

ప్రత్యేక ఐ. ఎ. ఎఫ్. విమానంలో డా॥ హుస్సేన్ యిక్కడికి చేరిన వెంటనే విలేఖరులతో ముచ్చటిస్తూ తన పర్యటన విజ్ఞాన దాయకంగా, కుతూహల కరంగా ఉందన్నారు.

తాను పర్యటించిన దేశాల్లో భారత దేశంపట్ల అశేషసుహృద్భావం, స్నేహశీలం వ్యక్తమయినట్లు డా॥ జాకిర్ హుస్సేన్ తెలియజేశారు.

గతరాత్రి ఉపరాష్ట్రపతి ఇక్కడ విశ్రమించి నేటి ఉదయం ఢిల్లీకి రైలు కెక్కి వెళ్లారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు డిటెక్టివ్‌ల సంస్థ ఏర్పాటు

హైదరాబాద్, జులై 13

ప్రముఖులైన ప్రైవేటు వ్యక్తులచే ఆంధ్రప్రదేశ్‌లో "దర్యాప్తు మరియు సెక్యూరిటీ సర్వీసుల సంస్థ" ప్రారంభించబడినది.

అమెరికా, బ్రిటన్‌లోగల డిటెక్టివ్, సంస్థల పద్ధతిపైనే హైదరాబాదులోగల ఈ ప్రైవేటుసంస్థ విచారణలు దర్యాప్తులు కొనసాగిస్తుంది.

రిటైర్డు ఐ.సి.యస్., శ్రీటి. భాస్కరరావు ఈ సంస్థకు అధ్యక్షులు మాజీ పోలీసు అసిస్టెంట్ ఇన్స్పెక్టరుజనరల్ శ్రీ ఎస్. బాలకృష్ణనాయుడు, మేనేజింగ్ డైరెక్టరు మాజీపోలీసు సూపరింటెండెంట్ శ్రీఎస్. రామేశ్వరరావు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్: ప్రైవేటు డిటెక్టివ్‌ల మొదటి సంస్థ ప్రస్తుతము బొంబాయిలో పనిచేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేయబడిన ఈ సంస్థ ఇండియాలో రెండవది

గద్వాల హైస్కూల్ విద్యార్థి సంఘం ఎన్నికలు

గద్వాల, జులై 13

గద్వాల హైస్కూలు విద్యార్థి సంఘపు ఎన్నికలు 7వ తేదీన జరిగినవి. విడిగువ కనబరిచిన కార్యవర్గ సంఘము ఎన్నుకొనబడినది:

అధ్యక్షుడు శ్రీ డి. కాళిదాసు, కార్యదర్శి శ్రీ యస్. కె. సలాం, లీడరు పి. కృష్ణమూర్తి, డిబేటింగు సెక్రెట్రీ శ్రీ సి. రాధాకృష్ణ, క్రీడారంగ కార్యదర్శి డి. అంజన్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు శ్రీఎం. సూర్యారెడ్డి వీటికి అధ్వర్యం వహించారు.

విదేశాలలో కుటుంబ నియంత్రణ పథకాలు
బ్రిటన్‌నుంచి సాంకేతిక సహాయము

లండన్, జులై 13

ప్రపంచ జనాభా ఎక్కువైనందున ఉత్పన్నమైన సమస్యలను బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించినది. ఇతర సహాయ పద్ధతులలోనే విదేశాలలో కుటుంబ నియంత్రణ పథకాలకు కూడా సాంకేతిక సహాయం అందజేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధమని విదేశ వ్యవహారాల శాఖలో మంత్రి లార్డు డండీ ప్రభువుల సభలో ఇటీవల చెప్పారు. సహాయం లేదా సలహాలావలని కోరే దేశమే చొరవ చేసుకోవాలి. కుటుంబ నియంత్రణ విషయమై అధికార విధానమేమీలేదు దేశాలలో బ్రిటన్ కలిపించుకొనడం పొరపాటవుతుందన్నారు. సహాయమడిగే దేశాలకు నిపుణులను పంపిస్తుంది. బ్రిటన్ విదేశాలనుంచి తరిగిన వారు బ్రిటన్‌కు వచ్చి శిక్షణ పొందడానికి డబ్బు సమకూర్చుతుంది బ్రిటన్.

జనాభా సమస్యల పరిశీలనకు 1965 సెప్టెంబరులో జెనీవాలో జరిగే సమావేశానికి ఒక ప్రతినిధిని బ్రిటిష్ ప్రభుత్వం పంపుతుంది. ... .

అకాలీ వర్గాల మధ్య దొమ్మి

లూధియానా, జులై 13

లూధియానా నగరంలో జులై 11వ తేదీ రాత్రి అకాలీల్లో రెండు వర్గాలవారి మధ్య తీవ్రమైన కలతలు చెలరేగాయి. కారాసింగ్ వర్గానికి చెందిన ఒక కార్యకర్త దాడులు చేసిన ఫిర్యాదుదృష్ట్యా సంత్ అకాలీ దళ్ కార్యకర్తలపై దొమ్మి కేసుపోలీసు వారు నమోదు చేసినారు.

ఈ దొమ్మిలో అకాలీవర్గానికి చెందిన ముగ్గురు కార్యకర్తలకు దెబ్బలు తగిలాయట. —....

ఎలమంచిలి తాలూకా రైతులకు సహాయం
శాసనసభలో రెవెన్యూమంత్రి వివరణ

హైదరాబాదు, జులై 13

గత సంవత్సరం వరదలవల్ల వర్షాభావంవల్ల దెబ్బతిన్న యెలమంచిలి తాలూకా (విశాఖపట్నంజిల్లా)లోని 41 గ్రామాల రైతులకు సహాయం అందజేయబడినట్లు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

భూమిశిస్తు రెమిషన్ కూడా ఈ రైతులకు మంజూరు చేయబడినట్లు శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు. కూడా, ఇంతేకాక అవసరమైన రైతులకు పశుగ్రాసం, ఇళ్లు దెబ్బతిన్నవారికి ఒక్కొక్కరికి రు. 80బు నగదు ప్రకటు, మహిళలకు చీరెలు ఉచితంగా సప్లయిచేయబడ్డాయని మంత్రి వివరించారు. ....—

విశాఖ రేవు కార్మికుల సమ్మె విరమణ

హైదరాబాద్, జులై 13

విశాఖపట్నం హార్బరు, రేవు కార్మికుల యూనియన్ బుధవారాలుగా సాగించిన సమ్మె నేడుదయం విరమించబడింది.

యూనియన్ ప్రతిపాదించిన 42 డిమాండ్లను పునః పరిశీలిస్తామని పోర్టు ట్రస్టు అధ్యక్షుడు ఇచ్చిన హామీ దృష్ట్యా యీ సమ్మె విరమణజరిగింది ఈ డిమాండ్ల పట్ల యూనియన్‌కు మేనేజిమెంటుకు అభిప్రాయభేదాలున్నట్లయితే పరస్పర చర్చలకు వదలాలని తెలుపబడింది.

సమ్మెకాలాన్ని చెలవుగా భావించాలన్న సూచనను పోర్టు అధికారులు అంగీకరించలేదు.

విశాఖరేవులో 8వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. —....

ఈనెలాఖరుకు షేకద్దుల్లాపాక్ పర్యటన

కరాచీ, జులై 13

పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి సమావేశపు తేదీని నిర్ణయించేందుకు షేకద్దుల్లా మరో రెండుమూడు వారాల్లో పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళనున్నాడని కరాచీ డైలీన్యూస్ దినపత్రిక వ్రాసింది.

అయూబ్ ఖాన్ - టి టి. కె లిందు సమావేశ వార్తను పంపిన ఈ వార్తాపత్రిక లండన్ విలేఖరి యీ వార్తను పంపాడు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

గోదావరిపై వంతెనలు - రాష్ట్రంలో బియ్యం అవసరాలు, మిల్లులు - రాజేంద్రనగర్ అభివృద్ధి

హైదరాబాద్, జులై 13

కర్నూలు-కడప కాలువ అభివృద్ధికి రిమోడలింగ్ కుగాను మొత్తంవ్యయం రు. 75723520 లు అనీ పని ఏవో కొన్ని అంశాల్లో మినహా అన్నిటా పూర్తయినదనీ దీనితో 6 వేల ఎకరాలకు నీరు లభిస్తుందనీ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో పేర్కొన్నారు. పనిపూర్తి అయిన పిమ్మట 3 సంవత్సరాలకు అభివృద్ధిపన్ను విధించబడుతుందని మంత్రి చెప్పారు.

పోలీసులకు ఇండ్లు

మరో ప్రశ్నకు హోం మంత్రి శ్రీ మీరహ్మదలీఖాన్ సమాధానమిస్తూ 1962-63లో 317 క్వార్టర్లు, 1963-64 లో 312 క్వార్టర్లు పోలీసులనిమిత్తం నిర్మించబడ్డాయనీ 64-65 లో 663 ఇండ్లు, 2 బారకాసులు కూడా నిర్మించాలని తలపెట్టబడిందనీ వివరించారు.

రాజేంద్రనగర్ అభివృద్ధి

1964-65 లో రాజేంద్రనగర్ టౌన్‌షిప్ అభివృద్ధి నిమిత్తం 6 లక్షల రూపాయలు కేటాయించబడినట్లు ఒక ప్రశ్నకు జవాబిస్తూ పంచాయతీరాజ్ మంత్రి డా॥ ఎం.ఎన్. లక్ష్మీనర్సయ్య తెలియజేశారు. రాజేంద్రనగర్‌లోని సహకార శిక్షణ కేంద్రంలో 62 మంది సహకారశాఖ సబ్ రిజిస్ట్రార్లు శిక్షణ పొందుతున్నట్లు కూడా తెలుపబడింది. వీరి శిక్షణ కాలాన్ని 18 నెలల నుండి 12 నెలలకు తగ్గించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని కూడా ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని ట్రేడ్ యూనియనులు

కార్మిక సమాచార శాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు శాసనసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రంలో నమోదైన ట్రేడ్ యూనియన్‌లు 127ఉన్నాయనీ నాటిలో 58 హైదరాబాదులోనేఉన్నాయనీ తెలియజేశారు

కోయిల్ సాగర్ ప్రాజెక్టు

కోయిల్ సాగర్ ప్రాజెక్టు క్రింది ఆయకట్టు ఆవి 12వేలఎకరాలు, కాని 2500 ఎకరాలు ఉన్నదనీ ఈప్రాజెక్టు క్రింద రెండో పంటకు కూడా నీరు సప్లయి చేయడానికిగాను ఆనకట్టఎత్తు పెంచదలుస్తున్నామనీ మరో ప్రశ్నకు జవాబుగా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలియజేశారు.

కరీంనగర్ జిల్లాలోని దిగువమానేరు ప్రాజెక్టుకై సర్వే పూర్తయినదనీ ఈ ప్రాజెక్టు ఖర్చు రు 611 లక్షలనీ 72 వేల ఎకరాలు సాగుకు తేబడుతుందనీ కూడా మంత్రి వివరించారు.

గోదావరిపై వంతెన వ్యవహారం

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖవారు గోదావరినదిపై రాజమండ్రివద్ద రైలు-రోడ్డువంతెన నిర్మాణానికి ఆమోదించలేదా అని ఒకరు ప్రశ్నించగా వి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి కేంద్రంకైకొన్న నిర్ణయమేమిటో అధికారికంగా తెలియదన్నారు. గత ఏప్రిల్ నెలలో గోదావరిపై రైలు-రోడ్డు వంతెన నిర్మాణావశ్యకతను కేంద్రానికి తెలుపడానికై జరిగిన మంత్రులస్థాయి చర్చల ఫలితాంశమేమిటని ప్రశ్నించగా శ్రీ ఎ. సి ఇంకా కేంద్రంనుండి వర్తమానం రాలేదన్నారు.

భద్రాద్రివద్ద వంతెన

భద్రాచలంవద్ద గోదావరి నదిపై వంతెన నిర్మాణానికిగాను ఏప్రిల్ ఆఖరువరకు రు 58 67 లక్షలు ఖర్చు పెట్టబడిందనీ, ఇందులో సమాతమూ కేంద్రం భరించలేదనీ కాని కేంద్రం మాత్రం 20లక్షలు సహాయంచేస్తామని తెలిపిందనీ ఆ ధనం ఇవ్వబడితే 1965 జూన్ ఆఖరుకు వంతెనపై పనిపూర్తి కాగలుగుతుందనీ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలియజేశారు.

కూరగాయల పెంపకం

హైదరాబాదు, విశాఖపట్నం, కర్నూలు కేంద్రాల్లో 1964-65సంవత్సరమందు కూరగాయల పెంపకానికై పథకం మంజూరైందనీ ఈ పథకంక్రింద కూరగాయల పెంపకానికిగాను 2 వేల ఎకరాల భూమి ఒక్కొక్క కేంద్రంలో ఏర్పాటవుతుందనీ ఈ పథకానికిగాను రు263852లు మొత్తం ఖర్చవుతుందనీ ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి తెలియజేశారు.

రాష్ట్రంలో బియ్యం పరిస్థితి

రాష్ట్రంలో బియ్యం విషయములో 9 జిల్లాలు మిగులుగాను, 7 జిల్లాలు కొరతగాను ఉన్నవనీ నాల్గు జిల్లాలు స్వయంసమృద్ధముగా ఉన్నవనీనే, డు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు. వివరాలు ఇవి:-

మిగులు జిల్లాలు: తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి, కృష్ణా, నెల్లూరు, గుంటూరు, శ్రీకాకుళం, నిజామాబాదు, మహబూబునగర్, నల్గొండ. కొరతజిల్లాలు: విశాఖపట్నం, అనంతపూర్, కడప, కర్నూలు, చిత్తూరు, హైదరాబాద్, ఆదిలాబాదు. స్వయం సమృద్ధమైన జిల్లాలు: కరీంనగరం, ఖమ్మం, వరంగల్, మెదక.

1963 - 64 లో 41.89 లక్షల టన్నుల బియ్యము రాష్ట్రములో పండించబడినట్లు మంత్రి ఆసెంబ్లీలో వివరించారు.

సహకార రంగములో బియ్యము మరల్ని స్థాపించడానికిగాను సహకార మార్కెటింగ్ సంఘాలనుండి 11 దరఖాస్తులు వచ్చినట్లుకూడా మంత్రిమరో ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

మరికొన్ని వివరాలను అందజేస్తూ శ్రీ బలరామిరెడ్డి లక్షన్నర వ్యయముతో అరటన్నునుండి టన్నువరకూ దిగుబడి ఉండగల మిల్లులకై సహకార సంఘాలకు రూ. 2760500 మంజూరైందని తెలియజేశారు.

రాష్ట్రమంతటా అన్ని జిల్లాలకూ కావలసిన బియ్యము అవసరాలు 88.06లక్షల టన్నులు. ఈ బియ్యంలో 8788704 టన్నులు చవుకధరల దుకాణాల ద్వారా పంపిణీ అవుతున్నాయి. వీటిలో 1522 టన్నులు దిగుమతి చేసుకొన్న బియ్యం, 18774 టన్నులు మిల్లులనుండి సేకరించిన బియ్యము.

ఉత్తమ పంచాయతీలు

రాష్ట్రస్థాయిని ఉత్తమ పంచాయతీల నిర్ణయం ఇంకా జరుగలేదనీ త్వరలో ఆ నిర్ణయాల ఫలితాలు వెల్లడింపబడగలవనీ మరో ప్రశ్నకు జవాబిస్తూ పంచాయతీరాజ్ మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య తెలియజేశారు.

బ్లాకుల పునర్వర్గీకరణకుగానునియమింపబడిన ఉన్నతాధికార సంఘానికి రు2600 వ్యయమైనట్లుకూడా మంత్రి తెలియజేశారు. ఈ పునర్వర్గీకరణవల్ల వీటా 30.82 లక్షల వ్యయం తక్కువ కాగలదని ఆయన వివరించారు.

.....

డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావు
విస్కాన్సిన్ యూనివర్సిటీలో తెలుగు బోధనకు నియామకం

మాడిసన్, విస్కాన్సిన్ జులై. 13

ఢిల్లీ యూనివర్సిటీలో అధునిక భారతీయ భాషలశాఖలో అధ్యాపకుడుగా ఉంటున్న డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావుగారు వచ్చే సెప్టెంబరు మంచి విస్కాన్సిన్ యూనివర్సిటీలో తెలుగు, సంస్కృతం అధ్యాపకులుగా నియుక్తులైనారు.

డాక్టర్ వీరభద్రరావు ఈ రెండు భాషల బోధనతోపాటు, అమెరికన్ విద్యార్థులకు తెలుగు బోధించటంలో గల సమస్యలను గురించిన పరిశోధన పథకంలో కూడా పని కొనసాగిస్తారు. ఈయన ఈ పథకం 1961-62 విద్యాసంవత్సరంలో విస్కాన్సిన్‌లో అతిథి అధ్యాపకులుగా వెళ్ళినప్పుడు ప్రారంభించారు.

కురుక్షేత్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ ఫిలాసఫీ సీనియర్ లెక్చరర్ డాక్టర్ ధీరేంద్రశర్మ కూడా విస్కాన్సిన్ యూనివర్సిటీలో పని చేయటానికి వెళ్ళుతున్నారు. ఈయన పాలీ భాష నేర్చడమేకాక బౌద్ధమతం గురించిన ఒక కొత్తకోర్సు బోధిస్తారు.

.....

హ్యూం ఇచ్చినవిందుకు నుక్రుమా గైర్‌హాజర్

లండన్, జులై 13

బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూం ఇచ్చిన విందుకు హాజరుకావలని దిగా పంపిన ఆహ్వానాన్ని ఘానా అధ్యక్షుడు డా॥ క్వమే నుక్రుమా నిరాకరించాడు. కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి వచ్చిన ఆయా దేశాల అధిపతులందరకు హ్యూం గత రాత్రి విందుచేశారు.

ఆ క్రమంలో రాత్రి కూడా హ్యూం ఇటువంటి విందునే జరుపగా అప్పుడు కూడా ఘానా అధ్యక్షుడు హాజరు కాలేదు. స్వల్పమైన అసౌకర్యం కారణముగా నుక్రుమా విందులకు హాజరు కాలేదని భావించబడుతున్నది.

....—

ఇండ్లకు కొత్తరకం కప్పు

లండన్, జులై 14

ఇండ్లు చాలా కాలం మనడానికి ఉపయోగపడే ధర్మో ప్లాస్టిక్‌పై కప్పును బ్రిటన్ లోగ్లు కారు పరిశోధన మండలి రూపొందించినది నీటికి చెడిపోకుండా వెత్తా వెదురాన్ని నిరోధించేందుకు ఉపయోగపడే ఈ పూత పూయడం సులభం ఇంటువంటి పూత పూసిన గళ్ల గుడ్డను ఇంటికి కప్పుగా ఉపయోగిస్తారు. దీని మందం 1/16 అంగుళం ఉంటుంది. చదరపు మీటర్ కప్పు బరువు 2కిలో ప్రాముఖ్యంటుంది. కోల్డుస్టోరేజ్ భవనాల కప్పులకూ, ఉక్కూ, కలపల మధ్య పొరలుగా వేయడానికి కూడా పనికి వస్తుంది.

లేఖిని

చట్ట విరుద్ధంగా పన్నులు

అయ్యా!

మా తాలూకాలో వరసింగ్‌రావు పల్లె మజుర, రామతీర్థం గ్రామం వద్ద గలదు. 200 ఎకరాల భూములు వెనుకబడిన జాతులవారు పరంపర సాగుచేయుచున్నారు.

ఈ గ్రామం మక్తాగా ఉండి 1956 లో ఖాల్సాగా మారినది. 1948లో బందోబస్తునుండి భూములు కొలిచినను ఎవరిపేర ఏ నెంబరు పట్టాయున్న పర్చాలు రానులేదు. జమాబందీకాదు, మక్తేదారు చట్టవిరుద్ధముగా పన్నులు తీసుక

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్ ఎ.పి
18-7-1964

సన్న బియ్యము	
దొడ్డు బియ్యము	
బియ్యము అక్కుళ్ళు	
10 నెంబరు బియ్యము	
గొట్టె బియ్యము	
24 నెంబరు బియ్యము	
యస్. కె. బియ్యము	
కుసుమ బియ్యము	
ఢిల్లీ భోగాలు బియ్యము	
కె12 బియ్యము	
తెల్లజొన్నలు	62-00 64-00
చట్టిజొన్నలు	51-00 55-00
పచ్చజొన్నలు	51-00 53-00
పసుపు	140-00 153-00
కందులు పెద్దవి	84-00 87-00
కందులు చిన్నవి	77-00 80-00
పెసళ్ళు	74-00 85-00
మినుములు	64-00 66-00
శనగలు	68-00 70-00
ఉలవలు	44-00 45-00
తెల్లము	75-00 100-00
మిర్చి	150-00 190-00
చింతపండు	65-00 105-00
ఉల్లిగడ్డ	20-00 25-00
గోధుమలు	92-00 95-00
కుసుమలు	68-00 69-00
నువ్వులు	140-00 154-00
ఇలాయిచలుకు పెద్దది	184-00 188-00
ఇలాయిచ చిన్నది	95-00 105-00
ఆముదాలు	72-00 78-00
పత్తిగింజలు	38-00 48-00
నూనె (10కిలోలు)	24-00
పెద్ద కందిపప్పు	112-00 125-00
చిన్నకందిపప్పు	115-00 118-00
మినప పప్పు	90-00 92-00
పెసరుపప్పు	115-00 117-00
శనగపప్పు	77-00 88-00
నిరశనగపప్పు	98-00 99-00
ధనియాలు	205-00 215-00
పాత చింతపండు	50-00 65-00
కల్లుపిండి	80-00 80-50
ఎల్లిగడ్డ	60-00 70-00
కల్లు పిండి	81

ఈధరలు క్వింటల్ అనగా 100 గ్రాములకు ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సర్దుబు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

మధ్యప్రదేశ్‌లో బియ్యం మిల్లు

వారాసేవుని, జులై 13

మధ్యప్రదేశ్‌లోని ప్రధాన వరి ఉత్పత్తి ప్రాంతమైన వారాసేవునిలో 2న్నర లక్షల రూపాయలఖర్చుతో సహకార బియ్యంమిల్లు స్థాపించబడనున్నట్లు అధికార రీత్యా తెలుస్తున్నది.

హైదరాబాద్-ఎ

బుధవారం జూలై 15

4(5 4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55సూక్తి ముక్తావళి: 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తి పాటలు), 7-30 ఎ. కె. వి. నటరాజన్ 7-45 ఖ్యాయం హుస్సేన్; సారంగి 8-00 అం-వా, 8-15 లలితసంగీతం వి. వసంత, 8-30 హెచ్. ఎస్. గురురాజాచార్, 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మ॥11-45ఉన్నతపాఠశాలలకు (ఉర్దు) 12-15 హైదరాబాద్ బి వలె, 12-30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడ నుండికిలే), 1-00 మహిళా సమాజం 1-30 హసన్ మహమూద్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు బి వలె, 2-10 ఉ-వా 2-20 హైదరాబాదు బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 కన్నడ లోకగీతాలు, 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్ (హిందీ), 7-30 హైదరాబాద్ బి వలె, 8-00 నాటిక (విజయవాడ నుండి కిలే), 8-30 హసన్ మహమూద్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి కిలే, 9-45 నాటిక ఉర్దూ), 10-15 ఖ్యాయం హుస్సేన్: సారంగి 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా. 6-00 నుండి రా॥ 9-30 వరకు

89. 42 మీ (3335 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

నేషనల్ జూవెలరీ ఎగ్జిబిషన్

హైదరాబాద్‌లో నిజాం కాలేజి సమీపమునగల

సెంట్రల్ కో ఆపరేటివ్ యూనియన్ హాల్‌లో

జులై 9 నుండి 15 వరకు

ప్రతిరోజు సాయంత్రం 3.0 నుండి 7.0 గం.

ఆలిండియా హ్యాండి క్రాఫ్ట్స్ బోర్డు నిర్వహణ

మినిస్ట్రీ ఆఫ్ లా అండ్ సోషల్ సెక్యూరిటీ,

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా.

గ్రంథపఠనం మానవుల ఆత్మోన్నతికి దోహదం చేకూరుస్తుంది: రాష్ట్రపతి

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథాలయ భవనాలకు డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం

తిరుపతి, జులై 13

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథాలయ నూతన భవనాలను రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిన్న ప్రారంభోత్సవం చేశారు. విశ్వవిద్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయబడిన ఉత్సవంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

రాష్ట్రపతి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఈ గ్రంథాలయం మానవుల మనస్సును వికసింపజేసి, వారిఆత్మోన్నతికి దోహదంచేసి వారిలోని వైశాలి కత్వాన్ని పొలిగించడానికి కారణభూతంకాగలదనే విశ్వాసాన్ని వెల్లడించారు. భారత ఇతిహాసాలను ఇతర అమూల్య గ్రంథాలను అమూలాగ్రం చదివి అవగాహన చేసుకోవలసిన అవశ్యకతను వారు వక్కాణించారు.

ఐక్యరాజ్యసమితి కృషి ఫలితంగా తూర్పు, పశ్చిమ రాజ్యాలమధ్య సన్నిహితత్వం పెంపొందుతున్న ఈ రోజులలో ప్రపంచ ప్రయోజనాన్నే దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మంచిని పెంపొందించడానికి, ప్రయత్నించవలసిన అగత్యం ఎంతేని నేడు కలదని రాష్ట్రపతి అన్నారు.

ప్రజల మేధస్సుకు మెరుగుపెట్టి వారిని చురుకైన వారిగా తీర్చిదిద్దటంలో భారతీయ కవులు, రచయితలు, తత్వశాస్త్రవేత్తలు తమ తమ రచనలద్వారా ఎంతో కృషి చేశారని వీరిలో మహాకవికాళిదాసు చాలా ముఖ్యుడని రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. షేక్స్పియర్, మహాకవికాళిదాసు ఒకేరోజుకు చెందిన వారని కూడా పోలుస్తూ రాష్ట్రపతి ప్రసంగించారు.

ఈ గ్రంథాలను తెరచిన పఠితలెవరైనా ఇతర విషయాలన్నింటినీమరచి ఈ గ్రంథాలలో ప్రత్యక్షంగా తాము తమ ప్రతిబింబాన్ని చూసుకుంటారని డాక్టర్ రాధాకృష్ణన్ అభిభాషించారు. అందువలననే ప్రఖ్యాత రచయితలు, కళాకారులు విశ్వజనీనులుగా పరిగణింపబడుతారని ఆయన వివరించారు.

ఇదే సమాజం శాస్త్రీయ సాంకేతిక పందాలకు కూడా వర్తించగలదనీ, ఈ రంగంలో శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణుల సేవకూడా ప్రశంసించదగినదనే భారత అధ్యక్షుడు అభిప్రాయపడ్డారు.

విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిన్న ప్రాతఃకాలం రాష్ట్రపతి అడుగిడగానే రాష్ట్రగవర్నర్ శ్రీ పట్టం తానపిళ్ళే వారికి ఘనస్వాగతం తెలియజేశారు. ఆ తరువాత తమ గౌరవార్థం విద్యార్థి జాతీయ సైనికదళం సమర్పించిన గౌరవవందనాన్ని రాష్ట్రపతి స్వీకరించారు.

వివేకానందుని విగ్రహ ఆవిష్కరణ

తిరుపతిలో కార్యక్రమాలన్నీ ముగించుకొని నిన్న మధ్యాహ్నం ప్రత్యేక రైలులో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆయన పరివారం మద్రాసు చేరుకున్నారు.

మద్రాసు నగరంలో స్వామీవివేకానందుని విగ్రహాన్ని రాష్ట్రపతి ఆవిష్కరించారు. ఈ విగ్రహానికి గత జనవరి మాసంలోనే భారత ప్రధాని శ్రీ॥ జవహర్‌లాల్ నెహ్రూ ఆవిష్కరణ జరిపిఉండవలసినది. కాని అప్పట్లో వారు అనారోగ్యంగా ఉన్నందున కార్యక్రమం వాయిదా వేయబడింది.

ఆనాడు వివేకానందుడు చేసిన ఉద్బోధలు ఎంతో అమూల్యమైనవనీ, ఈనాటికీ వాటి విలువ చెక్కుచెదరలేదనీ అందువలన స్వామీ వివేకానందుని నాటి శంఖారావశబ్దాన్నే నేడు కూడా ప్రజలు ఆదర్శంగా గ్రహించాలని రాష్ట్రపతి ఈ సందర్భంలో ఉద్బోధించారు.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 9-00 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

42.02మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 కర్ణాటక సంగీతం, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ [4990 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా. 7-15,గ్రామస్థులకార్యక్రమము 7-30 వాద్యబృందం, 8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 హెచ్. ఎస్. గురురాజాచార్, 8-55 హైదరాబాదు ఎ వలె, 9-15 వర్తమాన విశేషాలు 9-25 విరామ సంగీతం, 9-30 హైదరాబాద్ ఎవలె, 9-45 సి.ఆదిరామండి, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

హైదరాబాదు-సి

345.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (కిలే)

విజయవాడ

857.1 మీ [840 కిలో సై]

ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, 6-40 అం-వా. 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగము కదంబకార్యక్రమము. 7-30 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ, 8-00 అం-వా, 8-15 లలితసంగీతం (హైదరాబాద్ నుండి కిలే), 8-30 హైదరాబాద్‌వలె, 9-00 ప్రసారసమాప్తి,

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం [హైదరాబాదు నుండి కిలే], 1-30 ఫిల్మ్ సంగీతం, 1-40హిం-వా,1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 అన్నదాత, 7-45 ఫిల్మ్‌సంగీతము, 8-00 నాటిక (మద్రాస్ నుండి కిలే), 8-30 వాద్యబృందం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం.వా; 9-15 వర్తమాన విశేషాలు, 9-25 విరామ సంగీతం, 9-30 ఢిల్లీనుండి కిలే, 9-45 లలిత సంగీతం, 10 00 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ- బి

200 మీ (1500 కిలోసై)

వివిధ భారతి (కిలే)

నూతన కౌన్సిలర్లకు స్వాగతసభ

చాదర్ఘాటు ఆర్యసమాజ భవనంలో

హైదరాబాద్, జులై 18

ఆదివారమునాడు సాయంకాలం క్రొత్తగా పురపాలక ఎన్నికలలో గెలుపొందిన కౌన్సిలర్లకు స్వాగతమిస్తూ చాదర్ఘాట్ ఆర్యసమాజ భవనములో దయానంద సరస్వతి గ్రంథాలయము, ఆర్యప్రాథమిక పాఠశాల, చాదర్ఘాట్ మహిళా సమాజముల పక్షమున అభినందన సభ ఏర్పాటు చేయబడినది.

శ్రీయుతులు శ్రీ కాసుల శ్రీనివాస్‌రావు -కౌన్సిలర్ చాదుష్షఫా నియోజకవర్గము- గోస్వామీజీ, వెంకటేశ్వర్లు, ఆకుల రంగయ్య దయానంద్, పద్మనాభం, నాగమల్లప్ప మున్నగువారు హాజరైనారు.

శ్రీ కె. అడ్డీనర్సయ్య -ఆర్యసమాజ మంత్రి- పరిచయోపన్యాస మిచ్చారు.

శ్రీ టి. కృష్ణదాస్ -కార్యదర్శి, గ్రంథాలయము- టి. రేణుక -కార్యదర్శిని మహిళా సమాజము- స్వాగతోపన్యాసమిచ్చారు.

శ్రీ కె. వెంకటరెడ్డి -ఆర్యసమాజ ఉపమంత్రి- అభివందనములు అందజేశారు.

వసంతమహోత్సవం

ఈ మాసము మొదటి వారములో ఆర్య ప్రాథమిక పాఠశాలలో వసంతమహోత్సవము సందర్భమున పూలమొక్కలు నాటబడినవి.

ఈ కార్యక్రమమునకు ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. దేవయ్య అధ్యక్షత వహించినారు. అసిస్టెంటు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎన్. సక్కుబాయి స్వాగతం చెప్పారు. శ్రీ టి. కృష్ణదాస్ మరికొందరు ఉపన్యసించారు. శ్రీమతి ఎన్. అంజమ్మ గులాబీమొక్క నాటినారు.

ఉపాధ్యాయిని లలిత విద్యార్థిబృందములో అందరికన్న చిన్న అమ్మాయి చి॥ మనోహర మొక్కలు పాతినారు.

దీన్‌యార్జంగ్ సంతాపసభ

దయానంద సరస్వతి గ్రంథాలయములో స్వర్గీయ శ్రీ దీన్‌యార్జంగ్ బహదూర్ సంతాపసభ 12 వ తేదీ ఆదివారంనాడు ఏర్పాటు చేయబడింది.

ఈ సంతాపసభ ముడల్ కాంగ్రెస్, ఆర్య ప్రాథమిక పాఠశాల గ్రంథాలయము, ఆర్యసమాజం, మహిళాసమాజము పక్షమున ఏర్పాటు చేయబడినది. డాక్టర్ అక్తర్ ఖాన్ అధ్యక్షత వహించారు.

బ్రిటన్‌లో భారతీయ పత్రికా సంపాదకుల పర్యటన

లండన్, జూలై 18

బ్రిటన్‌లో పర్యటిస్తున్న ఆరుగురు భారతీయ పత్రికా సంపాదకులు ఇంగ్లండు, ఆస్ట్రేలియాల మూడవ టెస్టుమ్యాచ్‌ను జూలై 6న చూచినారు. వారిపేర్లు- ఢిల్లీ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకుడు శ్రీ ప్రేమ్ భాటియా, ఢిల్లీ, ఇండియన్ న్యూస్-ఫ్యూచర్ అలయన్స్ ప్రధాన సంపాదకుడు శ్రీ దుర్గాదాస్, జుగంతర్ సంపాదకుడు, డైరెక్టరూ అయిన శ్రీ యస్. కె. ఘోష్, కాలికట్, మాతృభూమి నిర్వహణ సంపాదకుడు శ్రీ వి. కె. నాయర్, ఢిల్లీ, ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా న్యూస్ ఎడిటర్ శ్రీ టి. యస్. నీలాంతన్, మద్రాసు ది మెయిల్ సంపాదకుడు శ్రీ వి. పి. వి- రాజన్, కామన్వెల్తు వ్యవహారాల శాఖ ఆహ్వాన పై వీరు బ్రిటన్‌లో నెలరోజులు పర్యటిస్తున్నారు.

భారత రాజకీయ వేత్తల పర్యటన

కామన్వెల్తు వ్యవహారాల శాఖ అతిథులుగా భారతకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. మణిన్, ఉత్తర ప్రదేశ్ శాసన సభ్యుడు శ్రీ హెచ్. ఎస్. బహుగుణ, మద్రాసు శాసనసభ సభ్యురాలు శ్రీమతి ఎస్. మంజు భాషిణి, మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. బి. నింబాల్కర్ బ్రిటన్‌లో నెలరోజులు పర్యటిస్తున్నారు. బ్రిటన్‌లో విద్యా, పారిశ్రామిక, వైజ్ఞానిక, వ్యవసాయాభివృద్ధిని వారు పరిశీలిస్తారు- ట్రేడ్సు యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యాలయానికి వెళ్ళి సహాయ ప్రధాన కార్యదర్శితో మంతనాలు జరిపారు.

మలావీకి సోవియటు దేశం గుర్తింపు

మాస్కో, జూలై 18

నూతనరాజ్యం మలావీ స్వాతంత్ర్య సందర్భంగా మలావీ ప్రభుత్వాన్నీ, ప్రజలనూ ప్రధాని హేస్టింగ్స్ బండానూ నికితా క్రుశ్చేవ్ హృదయపూర్వకంగా అభినందించారు. మలావీని సోవియటు దేశం స్వతంత్ర, సర్వసత్తాధికార దేశంగా గుర్తిస్తున్నదనీ, దానితో దౌత్యసంబంధాలను స్థాపించుకోటానికి సిద్ధంగా వున్నదనీ నికితా క్రుశ్చేవ్ ప్రకటించారు.

పదేండ్ల బాలసంగీత మేధావి మైకేల్ గీస్

డుస్సెల్‌డార్ఫ్, జులై 13

వుంగరాల జుట్టుగల పది సంవత్సరాల వయస్సుగల బాలుడు చెకోస్లావేకియా రాజధాని ప్రాగ్‌లోను, ఆస్ట్రియాలో, పశ్చిమ జర్మనీలోను సంగీతప్రియులను హెచ్చుగా ఆకర్షిస్తున్నాడు. అతని పేరు మైకేల్ గీస్. వార్సు-రైన్-వెస్టుఫేలియా పారిశ్రామిక నగరం బీలీఫెల్డువాసి. ఇతను నిజంగా సంగీత బాలమేధావియా అనిపిస్తున్నాడు. ఇతనిని "వెస్టుఫేలియా మొజార్ట్" అని ఎవ్వరైనా అన్నప్పటికీ సంగీత విమర్శకులు కూడా ఒక్కొక్కప్పుడు కాదనడంలేదు.

మొజార్ట్ సంగీత లోకంలో ప్రసిద్ధుడు. ఆయన ఆరవవట, అంటే బాలుడుగా వున్నప్పుడే సంగీత కచేరీల పర్యటనచేశాడు. ఐరోపా నగరాలన్నింటిలోను కచేరీలు చేశాడు. కాని ఈవెస్టు ఫేలియా బాలమేధావి ఇంకా అంతగా పర్యటనలు చేయలేదుకాని సాల్జుబర్గు, వియన్నా, కోయింగ్స్ గ్రేట్టు, ప్రాగ్‌నగరాలలో కచ్చేరీలు ఇచ్చాడు. ఈ బాలుని సంగీతప్రజ్ఞను, సంగీతప్రదర్శనాశక్తిని సంగీతప్రియులందరూ మెచ్చుకొన్నారు. అందువల్లనే మొజార్ట్‌తో పోల్చారు. మొజార్ట్ సంగీత కేంద్రంలో విమర్శకుల సమక్షములో కూడా మైకేల్ తన ప్రజ్ఞను చూపి నిలవగలిగాడు. అందరిమన్ననలు పొందాడు అంటేకాదు. ఈ కేంద్రములో ఒక విద్యార్థిగా చేర్చుకున్నారు కూడా.

ఈ విషయములో మైకేల్ తలిదండ్రులు కొన్ని చిక్కులను ఎదుర్కొన్నారు. తండ్రి సంగీతమాస్టరు, ఆర్థికంగా కలవాడు కాదు. అయిదవ ఏటనే "చురుకైనవాడుగా" పరిగణించబడిన మైకేల్, పదవ సంవత్సరం వచ్చేవరకు అద్దె పియానోను వినియోగించాడు. బీలీఫెల్డు పట్టణంలో రెండుగదుల ఇంటిలో నివసిస్తూవుండేవాడు. ఈమధ్యనే అతనికి స్వంత పియానో లభించింది. ఒక పియానో ఫ్యాక్టరీ కార్మికులకు ఒక కచ్చేరీ కన్వగా, వారు ఒక పియానోను ఇతనికి బహూకరించారు. సాల్జుబర్గుకు ప్రయాణం చేసేనాటికి తన పట్టణవాసుల నుంచి 4000 డి. ఎం. ల స్కాలరుషిప్పు పొందాడు. అయితే ఇతని తండ్రికి మొజార్ట్ పట్టణములో సంగీతం పాఠాలు చెప్పుకొనే అవకాశము లభించలేదు, మైకేల్‌కు లభించిన సొమ్ము మొదటి మూడు నెలలలోనే అయిపోయింది. తండ్రికి పని లభించలేదు. ఆశలన్నీ నిరాశలై మైకేల్ కుటుంబంవారు బీలీఫెల్డుకు తిరిగి వచ్చారు.

కొన్నివారాలకే ఈనగరి పెక్కుమందికి తెలిసి సహాయము చేయడానికి సంసిద్ధతను తెలియజేశారు. కాని వీరు ఇచ్చే సొమ్ము మైకేల్ సంగీత విద్యాభ్యాసము పూర్తి చేయడానికి సరిపోలేదు. వార్సు-రైన్-వెస్టు ఫేలియా ప్రభుత్వము సాంస్కృతిక శాఖవారు కూడా ఎలాంటి సహాయం చేయలేకపోయారు. ఇప్పుడు సాల్స్‌బర్గు మేయరు స్వయముగా ముందుకువచ్చి మైకేల్‌కు సహాయము చేయడానికి సిద్ధమైనాడు.

సంగీత విద్యాభ్యాసము కొనసాగించడానికిగాను నెలకు 460 డి. ఎం. లు చొప్పున అందజేయడానికి సాల్స్‌బర్గు పురపాలక సంఘము తీర్మానించింది. ఆ ఆధారముతో మైకేల్ కుటుంబమువారు సాల్స్‌బర్గు పట్టణానికి తిరిగి వచ్చారు ఆ తరువాత బీలీఫెల్డు నగర వాసులుకూడా మరొక స్కాలరు షిప్పు ఇచ్చారు.

ఈ "వెస్టు ఫేలియా మొజార్ట్"— అనే బాల మేధావి ప్రసిద్ధ సంగీత కారులకు వ్యాఖ్యాత అవుతాడా? లేక సంగీత కర్తగా జన్మించాడా? లేక ఈయనకు పూర్వము కొందరివలె అంతర్జాతీయ సంగీత గగనములో ఒక తారాతారగా మెరిసి అందరూ ఆశ్చ



48 వ వారం!

శాంతి నాదావలిలా ఉండే ఉమ్మాయిగారు దొరమ్మా

మూడు మూవీస్...

మాగామనసులు

సంగీతం: కె.వి. మహాదేవన్, కథ-మాటలు

బసంత్ సెలెక్టు

హైదరాబాద్ బోల్లారమ్

ఆటలు: 2-30, 6.15, 9-30

—శ్రీ ఫిలింస్.

నేటి రాత్రి నేటి రాత్రి

కె. ఎన్. ప్రొడక్షన్స్ సమర్పించు:

షహీద్

* భగత్ సింగ్ *

తా: షమ్మీకపూర్, ప్రేమ్‌నాథ్, షకీల్, ఉల్లాస్, విజయకుమార్, అచల సచ్‌దేవ్.

8 రోజులు మాత్రమే.

అశోక్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

—శ్రీ పనీ కార్పొరేషన్ రిలీజ్.

అనుమానపు వలయంలో చిక్కుకున్న అమాయకురాలు

అన్నపూర్ణావారి చూడండి!

డాక్టర్ చక్రవర్తి



నిర్మాత: డి. మధుసూదనరావు, బి.A

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

దీపక్: హైదరాబాద్

అంజలి: సికింద్రాబాద్

నవయుగ

ప్రతిరోజు 3 ఆటలు: 2.30, 6.00, 9.30

16-7-64 గురువారం వరకు 2 థియేటర్లలో అడ్వాన్సు బుకింగ్.

దీపక్ లో: 11-00 నుండి 1-00 గం. వరకు, 8-00 నుండి 5 గం. వరకు,

అంజలిలో: ఆటల సమయాలలో మాత్రమే.

4 వ సంయుక్త వారం!

అశ్వరాజ పిక్చర్స్:

శ్రీ సత్యనారాయణ మాహాత్మ్యం (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రమణారెడ్డి, శాంతారావు, రేలంగి, గిరిజ, ముక్కామల, మాస్టర్ మునీంద్రబాబు, ఛాయాదేవి.

ప్రభాత్- హైదరాబాద్ ప్యారడైజ్- సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

లక్ష్మి - వరంగల్ మోహన్ - నిజామాబాద్ —వాణి విడుదల.

తూర్పు రాజుల ఆలయ పునరుద్ధరణ

కొలోజ్నీ, జులై 18

తూర్పురాజుల అవశేషాలను కొలోజ్నీకి కొనిపోయిన 800 వ దినోత్సవం రోజున, కొలోజ్నీలోని ఈ రాజుల రెథిడ్రామ్ పునరుద్ధరణ చేస్తారు. ఇది 12 వ శతాబ్దపు అమూల్య చారిత్రక చిహ్నంగా వుంది. శిథిలావస్థలో దీనికి 850 కిలో గ్రాముల స్మారక చిహ్నంపడిపోగల ప్రమాదం ఏర్పడింది. అనేక శతాబ్దాలుగా దీనికిగల కలప, వెండి-బంగారు ప్లేట్లు చెల్లాచెదురైపోయాయి. 1807 లో దీనిని ఒకదఫా పునరుద్ధరించారు. ఇప్పుడు జరిగే పునరుద్ధరణ కృషిలో ఈ చిహ్నం చారిత్రక అంశాలన్నింటిని యథాతథంగా వుంచాలన్న ప్రయత్నం జరుగుతూ వుంది. ఇందుకు పెక్కు సంవత్సరాలు పట్టవచ్చు. వార్షికోత్సవాల సందర్భంలో రోమన్ స్వర్ణకారుల ప్రదర్శనాన్నికూడా ఏర్పాటు చేస్తున్నారు. -యు.పి.ఎస్-

నిరాధారంగా వంతెన నిర్మాణం

కోబ్లెంజు, జులై 18

రైన్ నదిమీద న్యూవీడ్-కోబ్లెన్‌జ్‌ల మధ్య వంతెన నిర్మాణానికి పశ్చిమజర్మనీ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, కట్టడాల నిర్మాణ నిపుణులు కొత్తపద్ధతులను వినియోగిస్తున్నారు. వంతెనకు స్తంభాలు,దూలాలు వగయిరాలు నడిఒడ్డున సిద్ధంచేసి, నదిమీద ఎలాంటి ఆధారాలు, నిచ్చెనలు లేకుండా, రెండు తీరాలనుండి వంతెన భాగాలను నదిమీదకు తరలిస్తూ, మధ్యలో కలుసుకొనేటట్టు చేస్తున్నారు. ఈ పద్ధతివల్ల నదిమీద పడవల రాకపోకలకు ఇబ్బందివుండదు. రెండు గిర్డర్ వంతెనలుగా వున్న దీనిపొడవు 515 మీటర్లు: దీనినిర్మాణానికి 50వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు నాలుగు వేల టన్నుల సిమెంటు ఉపయోగించారు. (యు- పి. ఎస్.)

తూర్పు రాజుల ఆలయ పునరుద్ధరణ

కొలోజ్నీ, జులై 18

తూర్పురాజుల అవశేషాలను కొలోజ్నీకి కొనిపోయిన 800 వ దినోత్సవం రోజున, కొలోజ్నీలోని ఈ రాజుల రెథిడ్రామ్ పునరుద్ధరణ చేస్తారు. ఇది 12 వ శతాబ్దపు అమూల్య చారిత్రక చిహ్నంగా వుంది. శిథిలావస్థలో దీనికి 850 కిలో గ్రాముల స్మారక చిహ్నంపడిపోగల ప్రమాదం ఏర్పడింది. అనేక శతాబ్దాలుగా దీనికిగల కలప, వెండి-బంగారు ప్లేట్లు చెల్లాచెదురైపోయాయి. 1807 లో దీనిని ఒకదఫా పునరుద్ధరించారు. ఇప్పుడు జరిగే పునరుద్ధరణ కృషిలో ఈ చిహ్నం చారిత్రక అంశాలన్నింటిని యథాతథంగా వుంచాలన్న ప్రయత్నం జరుగుతూ వుంది. ఇందుకు పెక్కు సంవత్సరాలు పట్టవచ్చు. వార్షికోత్సవాల సందర్భంలో రోమన్ స్వర్ణకారుల ప్రదర్శనాన్నికూడా ఏర్పాటు చేస్తున్నారు. -యు.పి.ఎస్-

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

హైద్రాబాద్

అమ్మకం ప్రకటన

మున్సిపల్ మార్కెట్లలో ఖాళీగావున్న షెడ్లు, స్టాల్స్ స్వాధీనపు హక్కుకు మరియు కార్పొరేషన్ మేనేజిమెంటులో వున్న మార్కెట్లలో వున్నట్టి వాటిని 20-7-1964 సా॥ 2-0 గం॥ దారుల్‌షఫాలోని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోగల మెడికల్ ఆఫీసర్ హెల్తు కార్యాలయంలో బహిరంగ వేలం ద్వారా అమ్మకము జరుపబడును.

వేలంలో పాల్గొనుటకు డిపాజిట్ చేయవలసిన పైకం, వివరములు మరియు అమ్మకం నిబంధనలు, షరతులను మార్కెట్స్‌శాఖ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైద్రాబాద్ నుండి సెలవురోజులలో మినహా మిగతా ఆఫీసురోజులలో పని సమయములలో పొందవచ్చును

డాక్టర్ బి. రామచంద్రన్
కమీషనర్ (తరపున)
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

గ్రామసభలను పటిష్ఠం చేసేసంకల్పం

సమాజాభివృద్ధి పంచాయత్‌రాజ్ వార్షిక సమావేశంలో పరిశీలించే అంశాలు

న్యూఢిల్లీ, జులై 18

పంచాయతీరాజ్ సంస్థకు గ్రామసభ పునాదివంటిది. కొద్దిరోజుల్లో జరుగనున్న సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ వార్షి సమావేశంలో ఈ గ్రామ సభలను పటిష్టం చేసేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చిస్తారు. గ్రామసభల వ్యవహారాలను పరిశీలించటానికి కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వశాఖ నియమించిన పరిశీలక బృందం, గ్రామాలకు సంబంధించిన ముఖ్య విషయాలలో ఈ గ్రామసభ ప్రధాన పాత్ర వహించాలని ఉద్ఘాటించింది. భూములకు సంబంధించిన రికార్డుల నిర్వహణ, వ్యవసాయ భూములమీద, అడవుల మీద హక్కుల నిర్ణయించటం, పంట నీటి పంపిణీ, మొదలైనట్టి గ్రామానికి సంబంధించిన పనులను పంచాయతీలకు పదిలేయాలని ఈపరిశీలక బృందంచేసిన సూచనలనుఈ వార్షిక సమావేశంలోచర్చిస్తారు.జిల్లా సాంద్ర వ్యవసాయ కార్యక్రమం అమలు జరుగుతున్న ప్రాంతాలలోనూ, సుపోషక ఆహార పథకాలు అమలు జరుగుతున్న బ్లాకులలోనూ పంచాయతీలు ఎక్కువ చురుగ్గా పని చేస్తున్నాయి. పిల్లలకూ, తల్లులకూ యివి పుష్టిగల ఆహారాన్ని సమకూరుస్తున్నాయి, వ్యవసాయ క్షేత్రాలకు సంబంధించిన పథకాలను తయారుచేసుకోటంలో యివి వ్యక్తులకు సహాయం చేస్తున్నాయి కాబట్టి ఈ ప్రాంతాలలో గ్రామసభలను ఎక్కువ ప్రయోజనకరంగా వినియోగించుకో వీలవుతుంది. ఈ 500 బ్లాకులలోనూ గ్రామసభలు, చురుగ్గా పనిచేసేట్లు చేసే విషయం గురించి ఈ వార్షిక సమావేశంలో చర్చిస్తారు.

ఖైర్తాబాద్ వెనుకబడిన తరగతుల సంఘం

హైద్రాబాదు, జులై 18

ఖైర్తాబాదు వెనుకబడిన తరగతుల సంఘానికి శ్రీ శంకరయ్య నిన్నటి రోజున ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రాంతపు వెనుకబడినతరగతుల ఆర్థిక, సాంఘిక ప్రయోజనాల కారణంగావే ఈ సంఘం ఏర్పాటుచేసినట్టు ఆయన వివరించారు.

ఈ ప్రారంభోత్సవానికి శ్రీ సి. ఐ. యాండ్రిస్ అధ్యక్షత వహించారు.

దళిత తరగతుల లీగ్ అధ్యక్షుడు శ్రీ సి. నారాయణ మాట్లాడుతూ ఈ సంఘమును ప్రత్యర్థ సంస్థగా లేదా దురుద్దేశంతో ఏర్పాటుచేయలేదనీ అన్నారు. విద్యార్జనకై ఇప్పుడు బాలికలు మైళ్ళకొద్దీ నడిచి వెళ్ళాలసి వస్తున్నందున, ప్రభుత్వం ఒక మాధ్యమిక పాఠశాలను ఇక్కడ ప్రారంభించాలని ఆయన కోరారు. ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సత్యనారాయణ ధన్యవాదాలతో సమావేశం సమాప్తమైనది.

మహమ్మదీయ రాజ్యాల సమావేశం విఫలమయ్యే సూచన

కరాచీ, జులై 18

అరబ్ దేశాలతో ప్రమేయం లేకుండా ఇతర మహమ్మదీయ రాజ్యాలు టర్కీ, ఇరాన్, పాకిస్తాన్‌ల అధిపతులు సంకల్పించిన సమావేశం జయప్రదంగా జరగడానికి అవకాశక్కువగా కనుపిస్తున్నవని రాజకీయ పరిశీలకులు ఇక్కడ భావిస్తున్నారు.

పాశ్చాత్యరాజ్యాలపై ఆధారపడకుండా మనగలిగే మార్గాలు అన్వేషించేదుకు వీరు సమావేశమౌతున్నారని అంటున్నారు.

సమావేశం జరగడానికి వారం రోజుల వ్యవధి మాత్రమే ఉన్నప్పటికీ రాజ్యాల ప్రతినిధులు సమావేశపట్ల అంతగా ఉత్సాహం చూపడంలేదని వానిలో చొరవ కూడా పూర్తిగా కొదువైనదని అభివజ్ఞులు భావిస్తున్నారు.

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్
సికింద్రాబాద్ డివిజన్
నిరుపయోగమైన వస్తువుల

అమ్మకం ప్రకటన

సికింద్రాబాద్, నెహ్రూనగర్, మున్సిపల్ స్టోర్సు కాంపౌండ్‌లో నిల్వయున్న నిరుపయోగకరమైన వివిధ రకముల వస్తువుల కొనుటకు సీల్డు కొటేషన్లు కోరబడుచున్నవి. నిబంధనలు, వివరములను సికింద్రాబాద్ డివిజన్ (ఇంజనీరింగ్ అకౌంట్స్ బ్రాంచి) ఆఫీసు కార్యాలయంలో పనిరోజులలో చూడవచ్చును.

కొటేషన్లు అడిషనల్ సిటి ఇంజనీర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజనులో వుంచబడిన పెట్టెలో 20-7-1964 మధ్యాహ్నం 1-00 గం. లోపు వుంచవలెను. ఆలస్యంగా వచ్చిన కొటేషన్లు పరిశీలించబడవు.

(షహీద్ అహమద్)
అడిషనల్ కమీషనర్.
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,
సికింద్రాబాద్ డివిజన్.

ఇది ప్రాస్పెక్టస్ కాదు, ప్రకటన మాత్రమే

1956 కంపెనీల చట్టం 60 వ సెక్షనులో కోరబడిన ప్రకారం హైదరాబాద్ రిజిస్ట్రారు ఆఫ్ కంపెనీస్ ప్రాస్పెక్టసులో పేర్కొనబడిన డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్‌కు ప్రాస్పెక్టస్ కాపీ పంపబడియున్నది కంపెనీయొక్క ఈక్విటీ మరియు ప్రిఫరెన్స్ షేరులు మరియు దానిలో వ్యవహరించుటకు ఉత్తర్వుకు అధికార పూర్వకమైన కొటేషన్ కొరకు మద్రాసు మరియు హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు దరఖాస్తు చేయబడినది.

తెలంగాణ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ లిమిటెడ్

(1956 కంపెనీల చట్టం ప్రకారం ఇన్‌కార్పొరేట్ చేయబడినది)
రిజిష్టర్డు కార్యాలయం: "గ్రీన్ గేట్స్" సైఫాబాద్, హైదరాబాద్-22 (ఆం. ప్ర)

చందాల జాబితా 1964 జులై 24 వ తేదీ శుక్రవారం బ్యాంకింగ్ వేళలకు ప్రారంభించబడి 1964 ఆగస్టు 4వ తేదీ మంగళవారం బ్యాంకింగ్ వేళలకు లేక పైన పేర్కొనబడిన పబ్లిక్ చందాకు కోరబడిన పైకమునకు అంచాజాగా చందాలు వచ్చియున్న వెంటనే గడువుకు పూర్వం అయితే 1964 ఆగస్టు 8వ తేదీ సోమవారం బ్యాంకింగ్ వేళలకంటె ముందుగా కాకుండా మూసివేయబడును.

వాటా మూలధనం

అనుమతి పొందినది:

		రు.	రు.
3,50,000	ఈక్విటీ వాటాలు ప్రతిది రు. 10/-	35,00,000	
1,50,000	9.5% (కంపెనీ యొక్క పన్ను ఉచితం అయితే నిర్ణయింపబడినరేట్ల ఉత్పత్తిలోని అన్ని పన్నుల తగ్గింపు నుబట్టి) క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ వాటాలు ప్రతిది రు. 10/-	15,00,000	50,00,000

ప్రస్తుతం యిచ్చేది:

2,20,000	ఈక్విటీ వాటాలు ప్రతిది రు. 10/-	22,00,000	
80,000	9.5% (కంపెనీ యొక్క పన్ను ఉచితం అయితే నిర్ణయింపబడిన రేట్ల ఉత్పత్తిలోని అన్నిపన్నుల తగ్గింపు నుబట్టి) క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ వాటాలు ప్రతిది రు. 10/-	8,00,000	30,00,000

డైరెక్టర్లు, ప్రొమోటర్స్, వారి మిత్రులు మరియు అసోసియేట్స్ ద్వారా వసూలైన ధనం:

1,00,000	ప్రొమోటర్స్ డైరెక్టర్స్ వారి మిత్రులు మరియు అసోసియేట్స్‌ద్వారా వసూలైనధనం ఈక్విటీ వాటాలు ప్రతిది రు. 10/- (అట్టిది రు. 5,82,150/- చెల్లించబడి యున్నది.)	10,00,000	10,00,000

సమానమైన దానికి, నగదు పబ్లిక్ చందా కొరకు కోరబడినది:

1,20,000	ఈక్విటీ వాటాలు ప్రతిది రు. 10/-	12,00,000	
80,000	9.5% (కంపెనీ యొక్క పన్ను ఉచితం, అయితే నిర్ణయింపబడిన రేట్ల ఉత్పత్తిలో అన్ని పన్నుల తగ్గింపునుబట్టి) క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ వాటాలు ప్రతిది రు. 10/-	8,00,000	20,00,000

డబ్బు చెల్లించు షరతులు:

	ఈక్విటీ వాటాలు	ప్రిఫర్డ్ వాటాలు
దరఖాస్తు పైన	రు. 2.50	రు. 2.50
కేటాయింపు పైన	రు. 2.50	రు. 2.50

ప్రతివాటా రు. 2-50 మించకుండా మరియు రెండు కాల్స్ మధ్యన కనీసం 3 మాసముల వ్యవధి వుండుటనుబట్టి డైరెక్టర్లచే నిర్ణయించబడిన ప్రకారం రెండు కాల్స్‌లో ఈక్విటీ మరియు ప్రిఫరెన్స్ వాటా పైన మొత్తం రు. 5/- కేటాయింపు తేదీ నుండి మూడు మాసములలోపుగా మొదటి కాల్ చెల్లించకూడదు.

గడువు తేదీలోపు కేటాయింపు పైకం లేక ఏదయినా కాల్ పైకం చెల్లించని యెడల వాటాలు స్వాధీనపరుచుకోబడును.

నగదు తప్ప ఇతరవిధంగా పరిశీలనకై కేటాయింపబడిన లేక కేటాయించుటకు ప్రతిపాదింపబడిన వాటాలు లేవు.

ప్రజానమ్మతికై పైన కోరబడిన ప్రకారం ఈ దిగువన పూర్తిగా వ్రాతపూర్వకంగా యివ్వబడినది :-

పూచీదార్ల జాబితా

	పూచీపడిన వాటాలు ఈక్విటీ	ప్రిఫరెన్స్
1. ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రిజర్వు బ్యాంక్ బిల్డింగ్, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ.	50,000	25,000
2. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 8-1-174, ఫతేమైదాన్‌రోడ్, హైదరాబాద్ (ఆం-ప్ర)	25,000	25,000
3. కెనరా బ్యాంక్ లిమిటెడ్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.	40,000	—
4. ఇండస్ట్రియల్ మ్యూచుయల్ జనరల్ ఇన్స్యూరెన్స్ సొసైటి లిమిటెడ్; మౌంట్ రోడ్ - మద్రాసు-2.	—	20,000
5. మెసర్స్: సోమయాజులు అండ్ కంపెని, స్టాక్ అండ్ షేర్ బ్రోకర్స్ 887, తంబు చెట్టివీధి, మద్రాసు-1.	5 000	10,000
—మొత్తం:	1,20,000	80,000

ప్రాస్పెక్టస్ కాపీలతోసహా దరఖాస్తు ఫారములను కంపెనీ రిజిష్టర్డు కార్యాలయము లేక పైన పేర్కొన్న పూచీదార్లనుండి లేక బ్యాంకర్స్ మరియు ఇందులో తరువాత నుదాహరించబడే బ్రోకర్లనుండి పొందవచ్చును.

డైరెక్టర్ల బోర్డు

	డైరెక్టర్లుగావున్న కంపెనీలు
1. శ్రీ రాజా జె. రామేశ్వరరావు ఎమ్. పి. వనపర్తి రాజా "గ్రీన్ గేట్స్" సైఫాబాద్, హైదరాబాద్-22 (ఆం-ప్ర) చైర్మన్.	1. ట్రాన్స్‌ఫార్మర్ అండ్ స్విచ్‌గేర్ లిమిటెడ్. 2. ఓరియంట్ లాంగ్‌మన్స్ లిమిటెడ్. 3. దాల్‌మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్. 4. కృషి ఇంజన్స్ ప్రయివేట్ లిమిటెడ్; మొదలగునవి.
2. శ్రీ పి. ఆర్. రామకృష్ణన్ ఎమ్. పి. ఇండస్ట్రియలిస్టు, కోయంబత్తూర్, (మద్రాసు రాష్ట్రం)	1. రామకృష్ణా ఇండస్ట్రియల్స్ ప్రయివేట్ లిమిటెడ్. 2. జయలక్ష్మి మిల్స్ లిమిటెడ్. 3. రాధాకృష్ణ మిల్స్ లిమిటెడ్. 4. సౌత్ ఇండియా వైజెస్ లిమిటెడ్ 5. ఇండియన్ గ్రాఫిక్ ఆర్ట్స్ ఎక్విప్‌మెంట్ కంపెని లిమిటెడ్. 6. మద్రాసు అల్యూమినియం కంపెని లిమిటెడ్.
3. శ్రీ ఆర్. వి. జి. కె. రంగారావు ఎమ్. పి. బొబ్బిలి కుమార్‌రాజ "ది ప్యాలెస్" బొబ్బిలి, శ్రీకాకుళంజిల్లా, ఆంధ్రప్రదేశ్.	1. శ్రీరామా సుగర్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. 2. రాయల్ కార్పొరేషన్ ప్రయివేట్ లిమిటెడ్. 3. మద్రాసు కమర్షియల్ కార్పొరేషన్ ప్రయివేట్ లిమిటెడ్. 4. ఇంక్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, మద్రాసు. 5. మోటార్ పైన్ ప్రయివేట్ లిమిటెడ్ మొదలగునవి.
4. శ్రీ జె. వి. సోమయాజులు, వ్యాపారం, 887, తంబుచెట్టివీధి మద్రాస్-1.	1. ఆంధ్రా సిమెంట్ కంపెని లిమిటెడ్. 2. కావేరీ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ లిమిటెడ్. 3. తిరుపతి కాటన్‌మిల్స్‌లిమిటెడ్ 4. నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్. 5. మద్రాసు ఎవామిల్ వర్క్స్ లిమిటెడ్, మొదలగునవి.
5. శ్రీ ఆర్. ఎమ్. అరుణాచలం వ్యాపారం, 1-A. సుంగం కాళం, హైరోడ్ మద్రాసు-34.	బ్యాంకర్
6. శ్రీ ఎన్. వి. రామకృష్ణారెడ్డి, మునగాలరాజ, నెం. 5 మ్యూజియంరోడ్, బెంగుళూరు-1.	1. ఆంధ్ర సిమెంట్ కంపెని, లిమిటెడ్. 2. ఆంధ్ర సిమెంట్ కన్‌స్ట్రక్షన్స్ కంపెని లిమిటెడ్. 3. శ్రీ కృష్ణా కాటిల్ ఫారమ్స్ ప్రయివేట్ లిమిటెడ్.
7. నవాబ్ ఫజిలత్ జుంగ్, బంగ్లా నెం: 10-1-18/1 ఎ. సి. గార్డ్స్, హైదరాబాద్ (ఆం-ప్ర)	భూస్వామి

మేనేజింగ్ ఏజంట్లు

వన ఇండస్ట్రియల్స్ ప్రయివేట్ లిమిటెడ్, "గ్రీన్ గేట్స్" సైఫాబాద్, హైదరాబాద్-22. (ఆం-ప్ర)

బ్యాంకర్స్

1. ది కెనరా బ్యాంక్ లిమిటెడ్ - సికింద్రాబాద్.
2. ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ - హైదరాబాద్.
3. ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ - హైదరాబాద్.
4. ది ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్ - హైదరాబాద్.

ఆడిటర్స్

మెసర్స్: శేఖర్ అండ్ కంపెని, ఛార్టర్డు అకౌంటెంట్స్, 188/4, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. (ఆం. ప్ర.)

న్యాయ సలహాదారు

శ్రీ టి. రామచంద్రరావు, అడ్వొకేట్, "రతన్‌మహల్" హిమాయతీనగర్, హైదరాబాద్-29. (ఆం-ప్ర)

బ్రోకర్స్

హైదరాబాద్:-	మెసర్స్: పి. ఎ. అఫ్జల్ ఫర్కాత్ స్టాక్ అండ్ షేర్ బ్రోకర్స్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్.
మద్రాసు:-	మెసర్స్: సోమయాజులు అండ్ కంపెని, 887 తంబు చెట్టివీధి మద్రాస్-1. మెసర్స్: మెకనాచి అండ్ కంపెని స్టాక్ అండ్ షేర్ ఎక్స్ఛేంజి అండ్ ఫ్రీయిట్ బ్రోకర్స్ P. B. నెం. 291. మార్కంటైల్ బ్యాంక్ బిల్డింగ్స్, మద్రాసు-1.
మద్రాసు:	మెసర్స్: సుబ్రహ్మణ్యం అండ్ కంపెని స్టాక్, షేర్ అండ్ పైనాన్స్ (బ్రోకర్స్) P. B. నెం: 1641, మొదటి అంతస్తు 14 సెకండ్ లేన్ బీచ్- మద్రాసు- 1.
బెంగుళూరు:	మెసర్స్: పి. ఆర్. సుబ్రహ్మణ్యం అండ్ సన్స్ "శ్రీ శివ" 24, ఫోర్టువీధి, బెన్సార్ క్రాస్ ఎస్టేట్ బెంగుళూరు- 1.
బొంబాయి:	మెసర్స్: పి. ఆర్. సుబ్రహ్మణ్యం అండ్ సన్స్ స్టాక్ అండ్ షేర్ బ్రోకర్స్, 70- ఎ. స్టాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్, ఎప్పొలో వీధి ఫోర్టు బొంబాయి- 1.
	మెసర్స్: లేవిస్ అండ్ జాన్స్, బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్, ఎప్పొలో వీధి పోర్టు బొంబాయి- 1.
కోయంబత్తూర్:	మెసర్స్: చలం అండ్ కంపెని ప్రయివేట్ లిమిటెడ్ స్టాక్ అండ్ షేర్ బ్రోకర్స్: P. B. నెం: 195, 15/55, బిగ్‌బజార్ వీధి, కోయంబత్తూర్.

ఉద్దేశ్యములు

నూలు వడుకుటలో 12,096 కండెల ప్రాథమిక శక్తితో, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌లో ప్రత్తి నూలు ఉత్పత్తికి ముఖ్యంగా స్పిన్నింగ్ మిల్స్ ఏర్పాటుకు అసోసియేషన్ మెమొరాండంలో పేర్కొన్న అనేక అవసరములకుగాను 1962 జులై 3 వ తేదీన హైదరాబాద్‌లో కంపెనీ ఇన్ కార్పొరేట్ చేయబడి మరియు కంపెని 22-5-1962 న ఇండస్ట్రియల్ లైసెన్సు నెం. L/28 (1/ 850/ TAX (B)/ 62 ను పొందియున్నది.

ఫ్యాక్టరీ ప్రదేశం

కంపెనీవారు 17-7-1962 తేదీన రిజిష్టర్ దస్తావేజు ద్వారా హైదరాబాద్, కాచిగూడ, జమాల్ బస్తీలో నెం: 8-1-82 లో నివసిస్తున్న శ్రీ సయ్యద్ హైదర్ కుమారుడు శ్రీ సయ్యద్ మహమ్మద్ నుండి పర్సాపూర్ రోడ్ పైన గల 62 ఎకరములు 29 గుంటల భూమినికొని స్వాధీనపరచుకొనియున్నది. ఫ్యాక్టరీ బిల్డింగ్ నిర్మాణంలో వున్నది. ఈ పని 1964 ఆగస్టు ఆఖరుకు పూర్తి కావచ్చును. ఈ ఫ్యాక్టరీ భవనములు అధునాతన పద్ధతిలో పూర్తి ఏర్పాట్లు కలిగియున్నవి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డువారు తమ లెటర్ నెం: T/25/ RP- 8/ 1578 తేది 20-2-64 ద్వారా 1964 అక్టోబర్ నుండి 600 కె. వి. ఎ. విద్యుత్ సరఫరా చేయుటకు హామీ యిచ్చి యున్నారు.

నిర్మాణపు ఏర్పాట్లకై ఇంతకుముందే ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటిబోర్డువారు ఎల్. టి. సప్లయి యిచ్చియున్నారు

ఉత్పత్తి ప్రారంభం

1965 జనవరి నుండి ఉత్పత్తి ప్రారంభించి 1965 జూన్‌లోపు పూర్తి ఉత్పత్తి చేయుటకు ఉద్దేశించియున్నది.

ప్రాజెక్టు ఖరీదు

అంచనా చేయబడిన ఖరీదు దిగువ నుదాహరించబడినది :-

1. స్థలం మరియు అభివృద్ధి	రు:	1,12,800
2. బిల్డింగ్స్, ఫ్యాక్టరీ అండ్ ఆఫీసు		8,00,000
3. దిగుమతి అయిన మెషినరీ		14,09,400
4. దేశీయమైన మెషినరీ		30,87,900
5. మిస్‌లేనియస్ ఎసెట్స్ అండ్ స్టోర్స్		2,48,700
6. కంటింజన్సీస్		5,42,600
7. ప్రీ- ఆపరేషనల్, ప్రిలిమినరీ, వడ్డీ, చిల్లర ఖర్చులు.		3,94,100
8. వర్కింగ్ మూల ధనం.		5,00,000
		70,75,000

నిధుల మార్గములు

ప్రాజెక్టు ఖరీదు రు. 70.75 లక్షలు దిగువ నుదాహరించిన ప్రకారం సేకరించుటకు ప్రతిపాదించబడినది.

1. వాటా మూలధనం	30,00,000
2. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్‌నుండి ఋణం.	20,00,000
3. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్‌నుండి గ్యారంటీ చేయబడి నిలిపి వుంచబడిన పైకం.	15,57,000
4. స్వల్పకాలపు అప్పులు.	5,18,000
—మొత్తం:	70,75,000

ప్రాస్పెక్టస్: ఇండియా అంతటా వున్నట్టి 22.09 లక్షల చేనేత మగ్గములలో ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 4.12 లక్షలు గలవు. ఈ చేనేత పని వారందరు తమకు కావలసిన వాటికై కోయంబత్తూర్, మధుర, అహమదాబాద్ మొదలగు దూర ప్రదేశములనుండి నూలు సప్లయిపైన ఆధారపడవలసియున్నది. క్రమమైన సప్లయి లేక చాలా యిబ్బందులు కలుగుచున్నవి.
ఆంధ్రప్రదేశ్‌లో 8.8 లక్షల ఎకరములలో ప్రత్తి పంట పండించబడుచున్నది. ప్రతి నూలు బేలు 392 పౌన్లది 1,20,000 బేల్స్ సుమారు ఉత్పత్తి జరుగుచున్నది. ఈ ప్రాంతంలో ఉత్పత్తి చేయుచున్న ప్రత్తి అంతయు రాష్ట్రంలోని నూలు ఉత్పత్తి కేంద్రముల అంతటికి పంపించుటకు సరిపోవుటలేదు.
పైన పేర్కొన్న ముఖ్యోద్దేశముల దృష్ట్యా ముడిప్రత్తి బాగా లభించుచు నూలుకు మంచి మార్కెట్ వున్నందున ప్రొమోటర్స్ హైదరాబాద్‌కు సమీపమున 12,096 కండెల శక్తితో స్పిన్నింగ్ మిల్స్ స్థాపించుటకు లైసెన్సు పొందియున్నారు. హైదరాబాద్ నగర కేంద్రమునుండి 6 మైళ్ళ దూరమున 62 ఎకరముల భూమిని కొని స్వాధీనపరుచుకొనియున్నారు. ఫ్యాక్టరీ ప్రదేశమునకు అవసరమయిన రహదారి, విద్యుత్, లేబరు, నీటి సరఫరాల సౌకర్యములన్నియు కల్పించుచున్నారు.

లాభముల అంచనా: కంపెనీవారు అధునాతనమైన మెషినరీతో ఫ్యాక్టరీ నిర్మాణంచేసి 1965 సంవత్సరం ఆరంభంలో ఉత్పత్తి చేయుటకు ఉద్దేశించియున్నారు. కంపెనీ తగినంత లాభముల సంపాదించి వాటాదార్లకు సరైన డివిడెండ్స్ చెల్లించబడునని డైరెక్టర్లు తలంచుచున్నారు.

Edited Printed and Published by N.Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Golkonda Printing Press Hyderabad A. P.